DATE: 04-09-2022 RNI NO : TELTEL/2021/81092

ఆదివారం 04 సెప్టెంబర్, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3 సంచిక(Issue) : 133

పేజీలు - 08 వెల: రూ 5/-

prajamantalu.com

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,




తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై ఫోకస్
పోలవరం తదితర అంశాలను ప్రస్తావించిన ఎపి మంత్రులు

5లో



కలెక్టర్ జితేశ్ పాటిల్‌కు మంత్రి కేటీఆర్ అండ
కష్టపడే అధికారులకు బీజేపీ నేతల బెదిరింపులు

5లో

# తెలంగాణ వజ్రోత్సవాలు



## స్వాతంత్ర్య వజ్రోత్సవాల తరహాలో.. మూడ్రోజుల పాటు తెలంగాణ వజ్రోత్సవాలు

- దేశంలో అంతర్భాగమైన రోజుగా పరిగణిస్తూ ఉత్సవాలు
- కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్ర కేబినేట్ కీలకనిర్ణయం
- 17న పబ్లిక్‌గార్డెన్స్‌లో కేసీఆర్ జెండా ఆవిష్కరణ
- నెక్లెస్‌రోడ్డు నుంచి పబ్లిక్‌గార్డెన్ వరకు భారీర్యాలీ

హైదరాబాద్, సెప్టెంబర్3:
రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనుంది. స్వతంత్ర భారత వజ్రోత్సవాల తరహాలోనే దేశంలో హైదరాబాద్ రాష్ట్రం అంతర్భాగమైన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ వజ్రోత్సవ వేడుకలను ఈ నెల 16,17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ప్రగతిభవన్ లో మూడు గంటల పాటు కేబినెట్ భేటీ జరిగింది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలు, పాలనాపరమైన అంశాలు, తెలంగాణ విలీన వజ్రోత్సవాల నిర్వహణ, విద్యుత్ బకాయిలు, ఇతర అంశాల్లో కేంద్రం వైఖరి, పోడు భూములు, ప్రభుత్వ ఉద్యోగులకు డీఏపై కేబినెట్ లో చర్చించారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం,

2022 సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ ప్రారంభ దినం' పాటించాలని నిర్ణయించింది. మూడు రోజుల పాటు వేడుకలను నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమానికి 2022 సెప్టెంబర్17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్న నేపథ్యంలో.. సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం' గా పాటిస్తూ.. సెప్టెంబర్ 16, 17, 18 తేదీల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ణవ్యాప్తంగా.. 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మంత్రిమండలి నిర్ణయించింది. వజ్రోత్సవాల ముగింపు వేడుకలను వచ్చే ఏడాది 2023 సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో మూడురోజుల పాటు ఘనంగా నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది. 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభంలో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలను సైతం నిర్ణయించింది. 16న రాష్ట్ణంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతీ యువకులతో భారీ ర్యాలీలు నిర్వహిస్తారు. 17న సీఎం కేసీఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రసంగిస్తారు.

## మునుగోడులో విజయం టీఆర్ఎస్‌దే

### సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయి

### ఎమ్మెల్యేలతో కమిటీలు వేస్తాం

### సీబీఐతో ఇబ్బందులు పెట్టేపనిలో కేంద్రం

### టీఆర్ఎస్ఎల్పీ భేటీలో కేసీఆర్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్3:
మునుగోడులో ఎప్పుడు ఎన్నిక జరిగినా గెలుపు టిఆర్ఎస్‌దే అని సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో సిఎం మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సర్వేలన్నీ మనకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఎమ్మెల్యేలతో కమిటీలు వేస్తామన్నారు. ఇదిలావుంటే టీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈడీ, సీబీఐ కి భయపడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు అనవసరంగా ఇష్యూ చేస్తున్నాయని దుయ్యబట్టారు. 'సీబీఐతో మనల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. మీ దగ్గరకు కూడా వచ్చే ప్రమాదం ఉంది. మహారాష్ట్ర లో శివసేన మాదిరిగా ఇక్కడా చేయాలని చూస్తారు. ఈడీ, సీబీఐ బెదిరింపులకు ఎవరూ భయపడొద్దు. సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలు మనపై పడతాయి. వాళ్లకు అవకాశం ఇచ్చే పనులు చేయవద్దు. అన్నిటికీ సిద్ధంగా ఉండాలి. సీబీఐ విచారణల విషయంలో రాష్ట్రాలఅనుమతి.. తప్పనిసరి చేసేలా కేంద్రంపై ఒత్తిడి చేద్దాం. అవసరమైతే న్యాయపోరాటం చేద్దాం' అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇదిలావుంటే



## సీఎం కేసీఆర్‌తో సీపీఎం నేతల భేటీ

### మునుగోడు ఎన్నికపై చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్3: సీపీఎం నేతలు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. సీఎం ఆహ్వానం మేరకు ప్రగతిభవన్‌లో కేసీఆర్‌తో సమావేశమయ్యారు. వీరి ఇరువురి భేటీతో ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి

## పోడు భూముల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ

### భద్రాచలం ముంపు బాధితుల కోసం ఇళ్ల నిర్మాణం

### తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయాలు

హైదరాబాద్, సెప్టెంబర్3:
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పోడు భూముల విషయంపై కేబినెట్ లో సుదీర్ఘంగా చర్చించారు. గిరిజనుల పోడు భూముల సమస్య పరిష్కారానికి రెవెన్యూ, ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలతో పాటు జిల్లాల మంత్రుల ఆధ్వర్యంలో.. ప్రతి జిల్లాలో సమన్వయ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు చేపట్టాలని కేబినెట్ సూచించింది. ప్రస్తుతం ప్రతి



## 17ను జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహించాలి

- పాతబస్తీలో 17న తిరంగాయాత్ర నిర్వహిస్తాం
- విమోచనంకోసం హిందూ, ముస్లింలు కలసి పోరాడారు
- మీడియా సమావేశంలో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ



## రాష్ట్రం ప్రవేశపెట్టిన ప్రతి స్కీమ్‌లోనూ కేంద్రంవాటా

- పన్నులువాటా రాష్ట్రాలకు వెంటవెంటనే విడుదల
- జీఎస్టీ వాటాలో ఎక్కడా పెండింగ్ లేనేలేదు
- సెస్సుల రూపంలో వసూళ్లు కూడా సంక్షేమానికే మళ్లింపు
- హరీష్‌రావు విషయాలు తెలుసుకోకుండా విమర్శించారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

హైదరాబాద్, సెప్టెంబర్3:
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి స్కీంలోనూ కేంద్రం వాటా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే పన్నులను ఎప్పటికప్పుడు వాటాల మేరకు రాష్ట్రాలకు విడుదల చేస్తూనే ఉన్నామని కూడా అన్నారు. ఇందులో బకాయిలు అంటూ ఉండనే ఉండవని అన్నారు. ఒక్కోసారి కొంతముందుగాగే నిధుల విడుదల జరుగుతుందని కూడా అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు బండి సంజయ్‌తో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... రాష్ట్రం వాటా ఇచ్చిన మరుక్షణంలోనే కేంద్రం వాటా విడుదల చేస్తున్నామన్నారు. అలాంటప్పుడు కేంద్రం వాటా ఉందని చెప్పడానికి రాష్ట్ర ప్రభుత్వానికున్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. కేంద్రం వాటా ఉన్న స్కీంకు కేంద్రం పేరు పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. అప్పులు తెచ్చి స్కీంలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడానికి తమకెలాంటి

## మరో 1540 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబర్3:
తెలంగాణలో మరో 1540 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ విభాగాల్లోని ఏఈఈ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 14 వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. మిషన్ భగీరథ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ట్రైబల్ వెల్ఫేర్, అర్అండ్‌బీ విభాగాల్లో ఈ ఖాళీలు ఉన్నాయి. వీటిని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానం ద్వారా భర్తీ చేయనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. పోస్టుల వివరాల్లోకి వెళ్తే.. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) సివిల్ పీఆర్ అండ్ ఆర్ డీ డిపార్ట్ మెంట్(మిషన్ భగీరథ) లో




## మునుగోడు ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోట

- ఇక్కడ ఓడించే శక్తి మోడీకి.. కేడీకి లేదు
- మునుగోడులో, టీఆర్ఎస్, బీజేపీలు గెలిచినా లాభంలేదు
- కాంగ్రెస్‌తో లాభంపొంది.. బీజేపీ పంచనచేరిన రాజగోపాల్
- టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలపై కాంగ్రెస్ చార్జ్‌షీట్
- గడపగడపకూ దీనిని తీసుకుని వెళ్లాలన్న కాంగ్రెస్ నేతలు
- కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్, ఉత్తమ్ జానా తదితరులు
- కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టండి: జానా పిలుపు

నల్గొండ, సెప్టెంబర్3:
మునుగోడులో కాంగ్రెస్‌ను ఓడించే శక్తి కేంద్రంలోని మోడీకి లేదు.. రాష్ట్రంలోని కేడీకి లేదని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చెందిందంటే దానికి కాంగ్రెస్ కారణమన్నారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ డెవలప్ అయితే..తెలంగాణ వచ్చాక కేసీఆర్ దందాలు చేసి అప్పుల పాలు చేశారని ఆరోపించారు. చెప్పుకోవడానికి చరిత్ర లేనోళ్లు... చేయడానికి చరిత్ర లేనోళ్లు..ఇవాళ మతంపేరు మీద, ప్రాంతం పేరు మీద వివాదాలు సృష్టించి

## ప్రజానాడి




డ్రగ్స్ దందా- నిందితుల్లో పలువురు సాంకేతిక, ఉన్నత విద్యా వంతులు

# మునుగోడులో విజయం టీఆర్ఎస్‌దే

కేంద్రం తీరుపై టీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్ మండిపడ్డారు. కేంద్రమంత్రుల దండయాత్ర మరింత పెరుగుతుందన్నారు. రాష్ట్ర మంత్రులు అలసత్వంతో ఉండొద్దని సూచించారు. బీజేపీ ఇతర రాష్ట్రాలలో చేసినట్లు.. ఇక్కడ చేద్దామనుకుంటే కుదరదని హెచ్చరించారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కార్యకలాపాలకు ఇచ్చిన సాధారణ సమ్మతిని రద్దు చేయాలని దేశంలోని అన్ని రాష్ట్రాలకు బిహార్ వేదికగా పిలుపునిచ్చిన కేసీఆర్ రాష్ట్రంలోనూ సీబీఐని అడ్డుకొనే దిశగా పావులు కదుపుతున్నారు. కొద్ది రోజులుగా తెలంగాణలో ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దూకుడు కొనసాగుతోంది. దానికితోడు కేసీఆర్ జైలుకు పోవుడు ఖాయమంటూ రాష్ట్ర బీజేపీ నాయకులు అవకాశం దొరికిన ప్రతిసారీ వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాధారణ సమ్మతిని ఉపసంహరించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అందులో భాగంగానే పశ్చిమ బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ సీబీఐకి 'నో ఎంట్రీ' చెప్పేందుకు సిద్ధమవుతోంది. సీబీఐ దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం ఇదివరకు ఇచ్చిన సాధారణ సమ్మతిని ఉపసంహరించుకునేందుకు ఇప్పటికే న్యాయ నిపుణులు, అధికారులతో ప్రభుత్వం చర్చించినట్లు తెలిసింది. 'సమ్మతి' ఉపసంహరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది.

# తెలంగాణ వజ్రోత్సవాలు

2022 సెప్టెంబర్17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్నది. ఈ నేపథ్యంలో 2022 సెప్టెంబర్ 17 ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం' గా పాటించాలని కేబినెట్ నిర్ణయించింది. సెప్టెంబర్ 16, 17, 18 తేదీలల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.. 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సమావేశం



నిర్ణయించింది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రగతిభవన్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. అసెంబ్లీ సమావేశాలు, పాలనాపరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అలాగే పలు చట్ట సవరణల బిల్లులపైనా మంత్రివర్గంలో చర్చలు జరిపారు. జీహెచ్ఎంసీ, పురపాలక చట్టాల సవరణలపై చర్చించారు. జీహెచ్ఎంసీ కో–ఆప్షన్ సభ్యుల సంఖ్య పెంపు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ గురించి మంత్రివర్గంలో చర్చ జరిపారు. మరో 5 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతుల మంజూరు అంశం సైతం ఈ భేటీలో చర్చించి ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. అటవీ కళాశాల, పరిశోధనా సంస్థల్లో కొత్త కోర్సులు, పోస్టులపై చర్చ జరగనుంది. సీఎంకు వినతిపత్రం అందజేసిన సీపీఎం నేతలుఅంతకుముందు సీఎం కేసీఆర్‌తో రాష్ట్ర సీపీఎం నేతలు సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన 20 సమస్యలపై సీఎంకు వినతిపత్రాన్ని సమర్పించారు. పోడు భూములు, ధరణి సమస్యలు, కౌలు రైతులు, గిరిజన రిజర్వేషన్లు, ఏకకాలంలో రుణమాఫీ, వీఆర్ఏలకు పేస్కేలు, ఉద్యోగాలు భర్తీ, ఉద్యోగుల బదిలీ తదితర అంశాలపై విజ్ఞప్తులు అందజేశారు.

# మునుగోడు ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోట

పబ్బం గడుపు కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలిచినా ఓడినా పోయేదేమి లేదని చెప్పారు. దుబ్బాక, హుజురాబాద్‌లో ఓడితే ఏమైందన్నారు. అటు దుబ్బాక, హుజురాబాద్‌లో గెలిచిన బీజేపీ ఆ నియోజకవర్గ ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి 140 ఏండ్లకు పైగా చరిత్ర ఉందన్నారు. దేశ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి..ఇక్కడ ప్రజల గోసను తీర్చింది కాంగ్రెస్ అని చెప్పారు. మూడు తరాలు దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబ వారసులం అని..మునుగోడులో కార్యకర్తలు కలిసికట్టుగా పోరాడి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలపై కాంగ్రెస్ చార్జ్‌షీట్ విడుదల చేసింది. కేసీఆర్, మోడీ మీద కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నాయని..వాటిని కేసీఆర్ పట్టించుకోవడం లేదని రేవంత్ మండిపడ్డారు. పోడు భూములు, రైతుల ఇబ్బందులను గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఒక రకమైన పరిహారం, మునుగోడు నియోజకవర్గ నిర్వాసితులకు మరో రకమైన పరిహారం ఇచ్చారని విమర్శించారు. సమస్యలను పరిష్కరించకుండా బీజేపీ, టీఆర్ఎస్‌లు మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. తోడేళ్ల మంద, మిడతల దండు లెక్క మునుగోడు నియోజకవర్గం మీద బీజేపీ, టీఆర్ఎస్‌లు పడుతున్నాయని..రెండు పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇకపోతే ఆగస్టు 15కు ఎంత ప్రాముఖ్యత ఉందో..తెలంగాణాలో సెప్టెంబర్ 17కు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమ సమయంలో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించలేదని విమర్శించిన కేసీఆర్..తెలంగాణ వచ్చాక..8 ఏండ్లలో సెప్టెంబర్ 17ను అధికారికంగా ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ఆంధ్రా వాళ్ల కమీషన్లకు కక్కుర్తి పడి కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని ఆరోపించారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని.. కేసీఆర్ క్యాబినెట్‌లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఇన్నేండ్లు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపని కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అటు కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి ఏడాది పాటు వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ ఎన్నో పదవులు ఇచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. 2009లో రాజగోపాల్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిందని.. ఓడిపోతే ఎమ్మెల్సీగా గెలిపించిందన్నారు. ఎమ్మెల్సీగా ఉండగానే..ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు వేసిన 97 వేల ఓట్లను మోడీకి 22 వేల కోట్లకు రాజగోపాల్ రెడ్డి అమ్ముకున్నాడని ఆరోపించారు. రాజీనామా చేస్తే నిధులు వస్తాయని రాజగోపాల్ రెడ్డి అన్నారని..రాజీనామా తర్వాత మునుగోడు నియోజకవర్గంలో ఎన్నిగ్రామాల్లో రోడ్లేశారని ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ అయిందా అని అడిగారు. రాజీనామాతో రాజగోపాల్ రెడ్డి మాత్రమే లాభపడ్డారని మండిపడ్డారు. మునుగోడు నియోజకవర్గంలో నేతల కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. మునుగోడులో నేతల అమ్మకాలు తప్ప అభివృద్ధి శూన్యమని చెప్పారు. పార్టీ మారిన నేతలను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని సూచించారు. 2018లో కాంగ్రెస్‌కు 97వేల ఓట్లు వచ్చాయని రేవంత్ రెడ్డి చెప్పారు. మన ఓట్లు మనకే పడేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రతీరోజూ రెండు గంటలు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలు, బస్తీల్లో తిరగాలని కోరారు. సమస్యలపై ప్రజలకు వివరించాలని..కాంగ్రెస్ వస్తే లాభమేందో చెప్పాలన్నారు. ప్రజల సమస్య లపై కొట్లాడాలని..చిత్తశుద్ధితో పనిచేస్తే నూటికి నూరు శాతం కాంగ్రెస్ 40 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తుం దని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టు కార్యకర్తలు కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. నాయకులు ఎటు పోయినా..ఈ ప్రాంత చరిత్ర తెలిసిన కమ్యూనిస్టు కార్యకర్తలు ఆలోచించాలన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ తో పాటు ప్రజలను మోసం చేయడం వల్లే ఉప ఎన్నిక వచ్చిందని ఆ పార్టీ సీనియర్ నేత, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మునుగోడులో జరిగిన కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలపై ఛార్జ్ షీట్?ను పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు విడుదల చేశారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట అన్న ఉత్తమ్ కుమార్.. బీజేపీలో చేరితే మునుగోడు ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పా లని డిమాండ్ చేశారు. 8 ఏండ్లలో జరగని అభివృద్ధి ఇప్పుడెట్లా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో టీఆర్ఎస్ సర్కారు ప్రజల కోసం చేసిందేమీ లేదని ఉత్తమ్ ఆరోపించారు. టీఆర్ఎస్, బీజేపీ మోసాలపై విడుదల చేసిన ఛార్జ్ షీట్ ప్రతి ఇంటికీ చేరాలని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు, భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వకపోవడం,



డిగ్రీ కాలేజీల ఏర్పాటు హామీ, పోడు భూముల సమస్యపై నిర్లక్ష్యం, డబుల్ బెడ్రూం ఇండ్ల హామీ, ఫ్లోరైడ్ సమస్య తదితర అంశాలపై ప్రజలను టీఆర్ఎస్ ఎలా మోసం చేసిందో ప్రజలకు వివరించాలని ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఎనిమిదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మునుగోడు గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, టీఆర్ఎస్ పాలనపై విడుదల చేసిన ఛార్జ్ షీట్‌ను కాంగ్రెస్ సైన్యం మునుగోడు నియోజకవర్గంలో గడపగడపకూ తీసుకెళ్లాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట అన్న ఉత్తమ్ కుమార్.. బీజేపీలో చేరితే మునుగోడు ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. 8 ఏండ్లలో జరగని అభివృద్ధి ఇప్పుడెట్లా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో టీఆర్ఎస్ సర్కారు ప్రజల కోసం చేసిందేమీ లేదని ఉత్తమ్ ఆరోపించారు. టీఆర్ఎస్, బీజేపీ మోసాలపై విడుదల చేసిన ఛార్జ్ షీట్ ప్రతి ఇంటికీ చేరాలని అన్నారు. టీఆర్ఎస్ పాలనపై జనంలో నమ్మకం పోయిందని కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రాజెక్టు పనులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పు పుట్టే పరిస్థితి లేక ప్రమాదంలో చిక్కుకుందని తెలిపారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ పాలనలను ప్రజలు గుర్తు చేసుకొని ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఛార్జ్ షీట్ అంశాలపై బీజేపీ, టీఆర్ఎస్ నేతలను ప్రజలు నిలదీయాలన్నారు. మునుగోడు సీటు గెలుపు కోసం టీఆర్ఎస్, బీజేపీ లు తహతహలాడుతున్నాయని... కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని జానారెడ్డి కోరారు.

## 17ను జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహించాలి

పాతబస్తీలో 17న తిరంగాయాత్ర నిర్వహిస్తాం

విమోచనంకోసం హిందూ, ముస్లింలు కలసి పోరాడారు

మీడియా సమావేశంలో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్,సెప్టెంబర్3: సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీమైన రోజు అని ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఆరోజును జాతీయ సమైక్యతా దినంగా పాటించాలని, తాము ఎఐఎం తరఫున నగరంలో తిరంగా యాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు ఇందులో పాల్గొంటారని అన్నారు. ఆయన శనివారం



మీడియా సమావేశంలో మాట్లాడుతూ విమోచన దినోత్సవం జరపాలని కేంద్రం నిర్ణయించింది. సెప్టెంబర్ 17న జాతీయ సమగ్రత దినోత్సవం నిర్వహించాలన్నారు. విమోచన దినోత్సవంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి కెసిఆర్ కు లేఖలు రాశామని అసదుద్దీన్ పేర్కొన్నారు. తెలంగాణ విమోచన కోసం హిందువులు, ముస్లింలు కలిసి పోరాడారని ఓవైసి వెల్లడించారు. తురేబాజ్ ఖాన్ లాంటి వారు వీరోచిత పోరాటం చేశారని గుర్తుచేశారు. 17న పాతబస్తీలో తిరంగాయాత్ర, బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. తాము నిర్వహించే బహిరంగ సభలో ఎంఐఎం ఎమ్మెలంతా పాల్గొంటారని ఓవైసీ తెలిపారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజు కాబట్టి సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యత దినంగా నిర్వహించాలన్నారు. ఈ మేరకు విమోచన దినోత్సవంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, తెలంగాణ సీఎం కేసీఆర్‌కు లేఖలు రాశామని తెలిపారు.

## మరో 1540 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

302 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏఈఈ సివిల్ విభాగం 211 పోస్టులు, ఏఈఈ సివిల్ ఎంఏ అండ్ యూడీ పీహెచ్ విభాగంలో 147, టీడబ్ల్యూ డిపార్ట్ మెంట్ లో 15, ఐ అండ్ సీడీ డిపార్ట్ మెంట్లో మొత్తం 704 ఖాళీలను గుర్తించారు. దీనిలో సివిల్ 320, మెకానికల్ 84, ఎలక్ట్రికల్ 200, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ విభాగంలో 100 పోస్టులను కేటాయించారు. ఇక ఏఈఈ మెకానికల్ ఐ అండ్ సీఏడీ డిపార్ట్ మెంట్ లో 03, ఏఈఈ (సివిల్) టీఆర్ అండ్ బీ విభాగంలో 145 , ఏఈఈ ఎలక్ట్రికల్ టీఆర్ అండ్ బీ విభాగంలో 13 పోస్టులను గుర్తించారు. మొత్తం 1540 పోస్టులకు సంబంధించి ఖాళీలను ఈ నోటీస్ లో పేర్కొన్నారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మిషన్ భగీరథ), పీఆర్ అండ్ ఆర్ డీ విభాగంలోని ఏఈఈ పోస్టులు, ఎంఏ అండ్ యూడీ పీహెచ్ విభాగంలో పోస్టులకు , టీడబ్ల్యూ డిపార్ట్ మెంట్, టీఆర్ అండ్ బీ విభాగంలోని పోస్టులకు సివిల్ విభాగంలో బీటెక్ పూర్తి చేసి ఉండాలి. ఐ అండ్ సీఏడీ విభాగంలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, అగ్రికల్చర్ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉండాలి. ఐఅండ్ సీఏడీ విభాగంలో( మెకానికల్) ఏఈఈ పోస్టులకు మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉండాలి. ఏఈఈ ఎలక్ట్రికల్ టీఆర్ అండ్ బీ విభాగంలోని పోస్టులకు ఎలక్ట్రికల్ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉండాలి. అభ్యర్థుల యొక్క వయస్సు 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. నెలకు రూ.54220 నుంచి రూ. 1,33,630 మధ్య చెల్లిస్తారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్ సైట్ ను సందర్శిచి తెలుసుకోవచ్చు.

## రాష్ట్రం ప్రవేశపెట్టిన ప్రతి స్కీమ్‌లోనూ కేంద్రంవాటా

సంబంధం లేదన్నారు. జనం సమస్యలు తెలుసుకోవడానికి పార్లమెంట్ ప్రవాస్ యోజన ప్రవేశపెట్టామని, రైతు సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని మంత్రి వెల్లడించారు. జిల్లాలో పర్యటించడం వల్ల చాలా విషయాలు అలాంటప్పుడు ఆదిలాబాద్‌లో ఉన్న ప్రాజెక్ట్‌కు హైదరాబాద్ ఎంపీ ఫొటో పెడతారా? అని ప్రశ్నించారు. కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్రం ఇవ్వకపోవడంతో ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. రాష్ట్ర మంత్రులు నిజానిజాలు



తెలుసుకున్నానని మంత్రి చెప్పారు. కేంద్ర మంత్రిగా తాను అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానం చెప్పలేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ట్యాక్స్ పేయర్స్ కట్టే ఒక్క రూపాయిని కూడా వేస్ట్ కానివ్వబోమని నిర్మలా సీతారామన్ తెలిపారు.

తన వ్యాఖ్యలను రాష్ట్ర మంత్రి హరీశ్ రావు వక్రీకరించారని, మంత్రి స్థాయిలో ఉన్న హరీశ్ రావు ప్రెస్ కాన్ఫరెన్స్ లో తానేం మాట్లాడానో విని మాట్లాడితే బాగుండేదని విమర్శించారు. 2021 వరకు తెలంగాణ ఆయుష్మాన్ భారత్‌లో ఎందుకు చేరలేదు?. మీడియా సమావేశంలో నేనేం మాట్లాడానో మంత్రి హరీష్ రావు పూర్తిగా తెలుసుకోవాలి.

హరీష్ రావు వ్యంగంగా, వెటకారంగా మాట్లాడటం సరికాదు. మంత్రులు అవతలి వారు ఏం మాట్లాడారో జాగ్రత్తగా విని స్పందించాలి అని కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఆదాయంలో అత్యదజక బాగం హైదరాబాద్ నుంచే వస్తుందని, తెలుసుకొని మాట్లాడాలి. 60 శాతం నిధులు కేంద్రం ఇస్తే.. 40 శాతం రాష్ట్రాలుభరించాలి. హైదరాబాద్ నుంచే తెలంగాణకు 55 శాతం ఆదాయం వస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ లాభసాటి కాదని నిపుణులే అంటున్నారు. అప్పులు తీసుకొచ్చి చేసే పనులు ఆలస్యం అయితే కేంద్రానిది బాధ్యత కాదన్నారు. రైతుల సమస్యలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాం. జిల్లాల పర్యటనలో చాలా విషయాలు తెలుసుకున్నాను. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పార్లమెంట్ ప్రవాస్ యోజన ఉంది. ప్రతీ పథకంలో కేంద్రం వాటా ఉంటుంది. నిధులు పక్కదారి పట్టకుండా డిజిటలైజేషన్ తెచ్చాము. సెస్‌ల పేరుతో వసూలు చేసే నిధులు కూడా రాష్ట్రాలకే వెళ్తాయి. ఏ కారణంతో సెస్ వసూలు చేశారో.. వాటి కోసమే ఆ నిధులు ఖర్చు చేయాలి. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన ఫార్ములా ప్రకారం రాష్ట్రాలకు నిధులు ఇస్తూనే ఉన్నాము. ఈ స్టేట్‌కు తక్కువ, ఒక రాష్ట్రానికి ఎక్కువ ఇవ్వడం అనేది ఉండదు అని స్పష్టం చేశారు.

## పోడు భూముల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ



నియోజకవర్గంలో 100 మందికి దళితబంధు పథకాన్ని అందిస్తున్నారు.100 మంది లబ్దిదారులతో పాటు మరో 500 మందికి కూడా దళిత బంధు పథకాన్ని విస్తరించాలని నిర్ణయించారు. ఇదే విధానాన్ని హుజూరాబాద్ నియోజకవర్గంలో అమలు చేస్తున్న నేపథ్యంలో మిగిలిన 118 నియోజకవర్గాల్లోనూ అమలు చేయాలని నిర్ణయించారు. లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా ముగించాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది. జీహెచ్ఎంసీ, మున్సిపల్ కార్పొరేషన్లలో కో ఆప్షన్ మెంబర్ల సంఖ్యను పెంచాలని నిర్ణయం. జీహెచ్ఎంసీలో 5 నుండి 15 వరకు, ఇతర కార్పొరేషన్లలో 5 నుండి 10 వరకు కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను పెంచాలని తీర్మానం చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఫారెస్ట్ యూనివర్శిటీకి కొత్త పోస్టులను మంజూరు చేయాలని తీర్మానం. సుంకిశాల నుంచి హైదరాబాద్ నగరానికి నీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగు పరచాలని నిర్ణయం. అదనంగా 33 టీఎంసీల నీటిని శుద్ధి చేసి నగర ప్రజలకు సరఫరా చేయాలని నిర్ణయం. ఇందుకోసం రూ.2214.79 కోట్లను మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కోర్టు భవనాల నిర్మాణాల కోసం 21జిల్లా కేంద్రాల్లో స్థలాల కేటాయింపు జరపాలని తీర్మానించారు. భద్రాచలంలో ముంపు ప్రాంతాల్లోని 2016 కుటుంబాలకు నూతనంగా కాలనీలను నిర్మించి ఇవ్వాలని నిర్ణయించారు.

## సీఎం కేసీఆర్‌తో సీపీఎం నేతల భేటీ

తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు ప్రగతి భవన్‌కు వెళ్లారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాసకు సీపీఎం మద్దతు ప్రకటించిన తర్వాత తొలిసారి సీఎంతో సమావేశం కావడంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. మునుగోడు ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు తాజా రాజకీయాలపైన చర్చించారు. భాజపాకు వ్యతిరేకంగా కేసీఆర్ చేస్తున్న పోరాటాన్ని స్వాగతిస్తున్నామని చెప్పి, ఈ ఎన్నికలో తమ మద్దతు తెరాస పార్టీకే ఉంటుందని మునుగోడు సభకు ముందు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. ఈ ఒక్క ఎన్నికలో మాత్రమే తెరాస పార్టీకి మద్దతు ఇస్తామని సమావేశంలో తెలిపారు. దీంతో కేసీఆర్‌తో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఉపఎన్నికలో ఎలాగైనా సత్తా చాటాలని.. భాజపా, తెరాస పార్టీలు ఇప్పటికే పావులు కదుపుతున్నాయి. ఈ రెండు పార్టీలు పోటాపోటీగా ప్రచారాలు, సభలతో బలప్రదర్శన చేస్తుంటే.. కాంగ్రెస్? మాత్రం ఆచితూచి అడుగులు వేస్తోంది. ం



## సరూర్‌నగర్ కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు

స్థానిక కార్పోరేటర్ హస్తం ఉన్నట్లు గుర్తింపు

హైదరాబాద్,సెప్టెంబర్3:నగరంలోని సరూర్‌నగర్ కిడ్నాప్ కేసులో కొత్త ట్విస్ట్ నెలకొంది. తన కిడ్నాప్ వెనుక కార్పొరేటర్ హస్తం ఉందని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నల్లగొండ చింతపల్లికి తీసుకెళ్లి నరబలి ఇచ్చేందుకు యత్నం చేశారని ఆరోపించారు. ఇంటికి వెళ్తుండగా నన్ను కొట్టి..కారులో తీసుకెళ్లారని వాపోయాడు. కారులో చిత్రహింసలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశాడు. గంజాయి తాగి సిగరెట్లతో కాల్చారని ఆరోపించించారు. తనను నరబలి చేస్తామని స్నానం చేసే రావాలని పంపించారని చెప్పారు. నన్ను చంపేందుకు యత్నిస్తుండగా ఎస్వోటీ పోలీసులు రక్షించారని పేర్కొన్నాడు మొత్తం 12 మంది తనపై దాడి చేసినట్లు బాధితుడు సుబ్రహ్మణ్యం వెల్లడించాడు. సరూర్ నగర్ యువకుడి కిడ్నాప్ కేసులో గడ్డి అన్నారం కార్పొరేటర్ పాత్ర ఉన్నట్లు యువకుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సరూర్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సరూర్ నగర్ పీ అండ్ టీ కాలనీ లో లంకా లక్ష్మీ నారాయణ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. అయితే మంగళవారం రాత్రి లక్ష్మీ నారాయణ కుమారుడు సుబ్రహ్మణ్యం(24)ను గుర్తు తెలియని దుండగులు కిడ్నాప్ చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకున్న సరూర్ నగర్ పోలీసులు గాలింపు చేపట్టారు. గంటల వ్యవధిలోనే కిడ్నాప్ ఉదంతాన్ని ఛేధించారు. యువకుడిని కిడ్నాప్ చేసిన 9 మంది దుండగులను నల్గొండ జిల్లా చింతపల్లి వద్ద ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గడ్డి అన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డితో పాటు అతని అనుచరులను అరెస్ట్ చేసిన పోలీసులు... కేసు దర్యాప్తు చేస్తున్నారు. కిడ్నాప్ కు యువకుడి తండ్రి లంకా లక్ష్మీ నారాయణకు కార్పొరేటర్ బంధువుతో అక్రమ సంబంధం ఉందని, ఆస్తి తగాదాలు కూడా కిడ్నాప్ కు కారణమని పోలీసులు తెలిపారు.

## మళ్లీ స్వదేశం చేరుకున్న మాజీ అధ్యక్షుడు

కొలంబో,సెప్టెంబర్3:దేశాన్ని విడిచి పారిపోయిన శ్రీలంక మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్ష శుక్రవారం తిరిగి స్వదేశం చేరుకున్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ఏడు వారాల క్రితం రాజపక్ష దేశం విడిచి వెళ్లారు. అయితే మళ్లీ స్వదేశానికి వచ్చిన సందర్భంగా ఆయనకు మంత్రులు, రాజకీయవేత్తలు ఎయిర్‌పోర్ట్ వద్ద స్వాగతం పలికినట్లు తెలుస్తోంది. విమానం నుంచి గోటబయ దిగగానే రాజకీయవేత్తలు పూలమాలలతో పరుగెత్తుకు వచ్చినట్లు ఓ ఎయిర్‌పోర్ట్ అధికారి తెలిపారు. జూలై నెలలో మిలిటరీ సహాయంతో రాజపక్ష దేశాన్ని విడిచి వెళ్లారు. ఆర్థిక సంక్షోభాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనకారులు భారీ సంఖ్యలో అధ్యక్ష భవనాన్ని చుట్టుముట్టిన విషయం తెలిసిందే. తొలుత సింగపూర్, ఆ తర్వాత థాయిలాండ్ వెళ్లిన గోటబయ తన రాజీనామా లేఖను పంపారు. 52 రోజుల పాటు దూరంగా ఉన్న గోటబయ బ్యాంగ్‌కాక్ నుంచి సింగపూర్ మీదుగా లంక చేరుకున్నారు. ఇన్నాళ్లూ ఆయన ఓ థాయిలాండ్ హోటల్‌లో ఉన్నారు.



జనగామ స్వర్ణ కళామందిర్ వెనుక వీధిలో జై గణేష్ ఉత్సవ కమిటీ, నవరాత్రుల్లో భాగంగా కుంకుమార్చన నిర్వహించ పాల్గొన్న గట్టు సుజాత, వంగపల్లి వనిత, ఓరుగంటి నీరజ, ఓరుగంటి పావని, కొత్తూరు మంజుల, భవాని, పావని, కొల్లూరి దివ్య, కామిని లలిత, కొత్తూరి పద్మ, ఎర్రం దివ్య.



టీ.పి.సి.సి సభ్యులు చేపూరి వినోద్ అధ్వర్యంలో చలో ఢిల్లీ కి బయలుదేరిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు. పాల్గొన్న జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, లింగాల ఘన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు నర్సింహులు (శివకుమార్), రఘునాథ్ పల్లి మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డమీది సురేష్ , ఎన్ ఎస్ యు ఐ జాతీయ ప్రతినిధి బోనాసి క్రాంతి కుమార్, జిల్లా నాయకులు చేపూరి చిరంజీవి, పేర్న రవి కురుమ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కడారి చిన్న నగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కడారి రవి, కడారి కుమార్.



జనగామలోని జూబ్లీ ఫంక్షన్ హాల్ ఎదురు వీధిలో గల వాసవి కాలనీ ఫేస్-2లో ఘనంగా జరగుతున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు.



జనగామ జిల్లా గుండ్లగడ్డ ప్రాంతంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి మండపంలో కుంకుమార్చనలో శ్రీ చక్రం రూపం కుంకుమలో రావడం. మొదట గణేష్ ని పూజ వినాయకుడికి పూలు పండ్లు నైవేద్యం సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించిన రామశర్మ, చంటేశ్వర శర్మ.

### ఇందుర్తి గల్లీ ఫ్రెండ్స్ యూత్ వినాయకుని వద్ద

## కుంకుమ పూజ, అన్నదానం

**చిగురుమామిడి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** గల్లీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా మహిళలతో కుంకుమ పూజలు కిరణ్ శర్మఆధ్వర్యంలో



నిర్వహించారు మరియు మహా అన్నదానం నిర్వహించారు. ఈ మహా అన్నదాన దాతగా కందుకూరి చంద్రమౌళి కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగింది. కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళలు దాదాపు 50 మంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ జితేందర్

**జగిత్యాల సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఫస్ట్ క్లాస్ అదనపు న్యాయమూర్తి జితేందర్ అన్నారు. శనివారం ఎస్.కే.ఎల్.ఎన్. రావు బిఈడి కళాశాలలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు సూచనలతో ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి జితేందర్ మాట్లాడుతూ.... ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించరాదని, వాహనం నడిపేవారు తప్పక లైసెన్స్ పొంది ఉండాలని, హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు ధరించి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించడమే కాకుండా అవగాహన లేని వారికి చట్టాల గూర్చి తెలియచేయాలని అన్నారు. మైనర్లకు వాహనం ఇవ్వరాదని, జరిగే పరిణామాలకు తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, అంతేకాకుండా ప్రమాద తీవ్రతను బట్టి చట్టపరంగా తల్లిదండ్రులు సైతం శిక్షార్హులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం ప్రభాకర్, సీనియర్ న్యాయవాది ఎస్పి సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, సురేష్ తో పాటు కళాశాల కరెస్పాండెంట్ ఎంవి నరసింహారెడ్డి, సామాజిక కార్యకర్త డాక్టర్ రాజగోపాలాచారి, ప్రిన్సిపల్ హర ఓం ప్రసాద్, వైస్



ప్రిన్సిపల్ తిరుపతి ,అధ్యాపక బృందం క్యాతం వేణు గోపాల్, అశోక్, సిరిసిల్ల రాజేంద్ర శర్మ, సాహితీ, లక్ష్మి, వనిత చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతిధులను శాలువాలతో సత్కరించారు. వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలోని విజేతలకు న్యాయ మూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

### జనగామలో మొదటిసారిగా ప్రారంభించిన

## ఇన్ఫినిటీ కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్

**జనగామ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశం కల్పించడానికి



శిక్షణ తరగతులు ఇంటర్నేషనల్ చెఫ్ రత్నాకర్ పేదురి ఆధ్వర్యంలో ఇన్ఫినిటీ కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ చే ప్రముఖ కోచింగ్ సెంటర్ మార్కోస్ అకాడమీ యాజమాన్యం ప్రారంభించబడింది. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుచున్నవి, డిగ్రీలు చదవలేదని బాధపడాల్సి అవసరం లేదని, ఎస్.ఎస్.సి., ఇంటర్ చదివిన చిన్నవయసు లోనే పెద్ద ఉద్యోగాలలో స్థిరపడే అవకాశాన్ని కల్పిస్తుందని, ఇన్ఫినిటీ కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ మెట్రో నగరాలకంటే మెరుగైన ప్రమాణాలతో పరికరాలతో తక్కువ ఫీజులతో ఇంటర్నేషనల్ స్థాయిలో శిక్షణనిస్తుందని చీఫ్ రత్నాకర్ పేదూరి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతీ విద్యార్థి విదేశాలలో ఉద్యోగంలో స్థిరపడాలనే లక్ష్యంతో స్థాపించిన తెలంగాణలోని ఏకైక విద్యాసంస్థ ఇన్ఫినిటీ కాలేజీ యని, ఇన్ఫినిటీలో చేరటం అంటే ఉద్యోగంలో చేరినట్టే అని భావించాలని అన్నారు. ఇంటర్నేషనల్ టూరిజం అండ్ హోటల్ రంగాలలో మహిళలకు ఉన్న అవకాశాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక శిక్షణతో పాటు ప్రత్యేక ఫీజు రాయితీ కల్పించటం జరుగుతుందని అన్నారు.

ఇన్ఫినిటీ విద్యార్థులనే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన వందలాది విద్యార్థులను విదేశాలలోని ప్రముఖ 7 స్టార్ 5 స్టార్ హోటల్‌లలో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడేలా చేస్తారని తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో అడ్మిషన్ల కొరకు సంప్రదించాలని, నూతన కలక్టరేట్, సూర్యాపేట రోడ్ లో శిక్షణ కేంద్రం ఉందని, ఆసక్తి కలిగిన వారు సెల్. 9014558597 సంప్రదించవచ్చునని, Admission@www.infinityglobaledu.com అన్ లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని చీఫ్ రత్నాకర్ పేదూరి తెలిపారు. ఇన్ఫినిటీ కాలేజ్ యాజమాన్యాన్ని కలిసి జనగామ ఆరా ఫౌండేషన్ చైర్మన్ కోంద్ర ప్రవీణ్ అభినందనలు తెలిపారు.

## ప్రతి ఓటరు గుర్తింపుకు ఆధార్ లింక్ చేయాలి

### కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య

**జనగామ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** ప్రతి ఓటరు గుర్తింపుకు తప్పనిసరి ఆధార్ నెంబర్ ను లింక్ చేయాలని




జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 18 సంవత్సరంలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలని, అందుకు కళాశాలల్లో బ్రాడ్ అంబాసిడర్ గా సీనియర్ విద్యార్థులను ఎంపిక చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృత పరచాలన్నారు. జిల్లాలో 857 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వాటికి బిఎల్ఓ సున్నారని అలాగే పంచాయతీ సెక్రటరీల సహకారంతో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు సంయుక్తంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టాలన్నారు. గ్రామాలలో గ్రామపంచాయతీ మున్సిపాలిటీలలో మున్సిపల్ కౌన్సిలర్లు బాధ్యత తీసుకొని ఓటర్ నమోదు పెంచాలన్నారు. ఓటర్ నమోదు పత్రాలలో ఫారం 6 లో ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని ఫారం 6 బి లో ఆధార్ నెంబర్ అనుసంధానం చేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ఓటరు నమోదు కార్యక్రమాన్ని, ఆధార్ లింకేజ్‌ను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తూ అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి డిఆర్డిఓ పిడి రామ్‌రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థ పటిష్ఠతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ ఆధీనంలో పనిచేయుచున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రారంభించుటకు జిల్లా పరిషత్ ద్వారా ఆమోదించబడిన



అండర్ టేకింగ్ సర్టిఫికెట్స్ సంబంధిత ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ కమిటి ఛైర్మన్ లకు శనివారం జిల్లా ప్రజా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్పర్సన దావ వసంత సురేష్ చేతులమీదుగా అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇప్పటివరకు 169 అండర్ టేకింగ్ సర్టిఫికెట్లు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే మొదలు అవుతుంది కాబట్టి విద్యార్థులు బాగా చదువుకోవాలి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి అనే ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిందని, భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించేందుకు, వారి ప్రయోజనాల పరిరక్షణకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో (ఎఫ్ఏసి) రామానుజనాచార్యులు, జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు, స్కూల్ కమిటి చైర్మన్లు మరియు జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపం వద్ద హోమం, అన్నదానం

**కొడిమ్యాల సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్ లో అంగడి బజార్ గణేష్ భక్తమండలి ఆధ్వర్యంలో గణపతి హోమము మరియు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి, గుర్రం లింగన్న, గుర్రం మోహన్, గుర్రం రవీందర్, రాపర్తి లక్ష్మణ్, నేరెళ్ల మహేష్, బోయిని మల్లేశం, కైలాసాని సత్యనారాయణ, ఇట్టే గంగాధర్, ముమ్మాడి రవి, చల్ల సంతోష్, కొండూరి సంతోష్, గుర్రం ప్రవీణ్, గణేష్, కొండ అనిల్ కుమార్, చెన్న రాజు, మరియు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తకు కాళ్లు ఫ్యాక్టర్, రూ.5 వేల ఆర్థిక సహాయం

**రాయికల్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త గోనే రాము కు ప్రమాదవశాత్తు కాళ్లు ఫ్యాక్చర్ కాగా వారిని పరామర్శించి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించిన జిల్లా బిజెపి నాయకులు



చిలకమర్రి మదన్ మోహన్, వీరితో రామాజీపేట్ ఎంపీటీసీ ఆకుల మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరి నాగరాజు, సీనియర్ నాయకులు కోల శంకర్, కంటే భూమేష్, రాయికల్ పట్టణ కార్యదర్శి సామల సతీష్ బీజేవైయం నాయకులు గుడిగందుల ప్రదీప్, పల్లికొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా

## గుండ్లగడ్డ కృష్ణబావిలో అన్నదానం

**జనగామ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా జనగామ గుండ్లగడ్డ కృష్ణబావిలో పట్టురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



అన్నదాతలు బాలాజి జ్యువలర్స్ దంపతులు, భగవతి జ్యువలర్స్ దంపతులు, జిల్లా సత్యనారాయణ దంపతులు, కందుకూరి శంకరయ్య దంపతులు, గట్టు కిరణ్ దంపతులు, గట్టు గోవర్ధన్ దంపతులు, మహమ్మద్ షకీల్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, అన్నప్రసాదాలు స్వీకరించవలసిందిగా కమిటీ కోరింది. ఈ అన్నదాన కార్యక్రమంలో చెల్లోజు నవీన్ చారి, ఆకుల నరేష్, గుదినేని త్రియంబకేశ్, గోగికర్ శివాజీ, శ్రీమల్ల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని చాటిన “ముస్లిం సోదరుడు”

### ‘అన్నదానం’ నిర్వహించిన ఎండీ రాజ్ మహమ్మద్

**కరీంనగర్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** మత సామరస్యాన్ని ప్రదర్శించే ఒక ప్రత్యేక సంజ్ఞలో, కరీంనగర్ పట్టణంలోని రామ్‌నగర్ ప్రాంతంలోని రోడ్ నంబర్ 7లోని గణేష్ మండపం వద్ద ముస్లిం సీనియర్ సిటిజన్ భక్తులకు భోజనం (అన్నదానం) అందించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశ్రాంత ఉపాధ్యాయుడు ముస్లిం ఎండీ రాజ్



మహమ్మద్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించి సుమారు 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుడికి పూజలు చేశారు. మున్సిపల్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ గణేష్ మండపంలో ‘అన్నదానం’ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఎండీ రాజ్ మహమ్మద్ కు ధన్యవాదాలు తెలిపారు. గణేశుడి ఆశీస్సులు తనపై ఎప్పటికీ కురుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, నరహరి, రాజేష్, ఎల్లేశం, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

## నేడే హనుమకొండ జిల్లా జర్నలిస్టుల సర్వసభ్య సమావేశం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా జర్నలిస్టు సభ్యులు ఆగస్ట్ 19 వ, తేదీన నిర్ణయించిన ప్రకారం హన్మకొండ జిల్లా సర్వసభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నికకు సంబంధించి సమావేశం నేడు అనగా సెప్టెంబర్ 4 వ, తేదీ ఆదివారం ఉదయం 10:30 గంటలకు హనుమకొండ ప్రెస్ క్లబ్ లో సమావేశానికి అందరు హాజరు కావాలని సీనియర్ జర్నలిస్టు బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. కాబట్టి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రాజకీయ ప్రయోజనాలే బిజెపి ఎజెండా !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయడమెలా..ఇప్పుడున్న పార్టీలను అణగదొక్కడమెలా అన్నదే ఇప్పుడు బిజెపి ఎజెండాగా మారింది. సమస్యలను పరిష్కనించడం అన్నది దాని అజెండాలో లేదు. ఈ రెండు రాష్ట్రాలు కలిసి పోరాడకుండా కూడా అది జాగ్రత్త పడుతోంది. అలాగే అవసరమైతే పోపు వేయడా నికి వెనకాడడం లేదు. ఈ క్రమంలో బిజెపి ఎత్తులను పసిగడుతూ ఉమ్మడిగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని రెండు తెలుగు రాష్ట్రాల నేతలు గుర్తించాలి. ఎపికి ప్రత్యేకహోదా తెలంగాణ విభజన సమస్యలు తీర్చే ఆలోచనలో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం సిద్దంగా లేదు. గత ఎనిమిదేళ్లుగా ఈ విషయంలో కేంద్రం దగా చేస్తూనే ఉంది. పైగా దబాయింపులకు పాల్పడుతోంది. ఎవరు ఎంతగా పోరాడినా పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తినా బిజెపి నేతల ప్రకటనలు చూస్తుంటే తెలుగు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించక పోగా పైపచ్చు చిచ్చు పెట్టే యత్నాల్లో ఉంది. తాజా ఘటనలు చూస్తుంటే ఇదే అర్థం అవుతోంది. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఉమ్మడిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపి తన ఆపరేషన్‌ను మొదల పెట్టి ఇప్పుడున్న ప్రభుత్వాలకు ఎసరు పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అలాగే తెలంగాణ లో కూడా అదే తరహాలో రాజకీయాలు నడపాలని చూస్తోంది. అయితే పెద్దగా పట్టు లేదా బలం లేని ఈ రెండు రాష్ట్రాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా పార్టీని బలోపేతం ఎలా చేస్తారన్నది బిజెపికే తెలియాలి. ఇక మరోవైపు ప్రజలు లేదా నేతలు ఎలాంటి పోరాటాటు చేసినా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా మాత్రం రావడం అన్నది కల్ల. మరో ఏడాదిన్నరలో ఎన్నికలు ఉన్నందున దీనిపైనే మోడీ ప్రభుత్వం కసరత్తులు ఉంటాయి. ప్రత్యేక హోదా సంగతి పక్కన పెడితే ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీని కూడా బిజెపి అటకెక్కించింది. లెఫ్ట్,కాంగ్రెస్ తదితర ప్రధాన రాజకీయ పార్టీలు రోడ్డెక్కినా లాభం లేదనిపిస్తోంది. ఇందులో కూడా అధికార, ప్రతిపక్షాలైన తెలుగుదేశం, వైసీపీ వ్యూహ ప్రతివ్యూహాలు కేవలం రాజకీయ లబ్దికి అనుగుణంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికలకు ఏడాదిన్నర ముందే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు వేడెక్కాయి. ఎన్‌డీఏ నుంచి తెలుగుదేశం పార్టీని బయటకు వచ్చేలా చేసిన బిజెపి ఇప్పుడు మళ్లీ ఆకర్షించే ప్రయత్నాల్లో ఉంది. ప్రజాక్షేత్రంలో బలం లేని కమ్యూనిస్టు పార్టీలతో పాటు కొంతమంది వ్యక్తులు కలిసి ప్రత్యేక హోదా అంటూ నినదించడం, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపీ దాన్ని అందిపుచ్చుకోవడం వల్ల వచ్చే లాభం లేదు. కమ్యూనిస్టులైన సీపీఎం, సీపీఐ సొంతంగా ఒక్క సీటు కూడా గెలవలేని పరిస్థితి. రాజకీయ విధానం విషయం వచ్చేసరికి ఈ రెండు పార్టీలదీ చెరో దారి! కమ్యూనిస్టులకు తోడుగా ఇప్పుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కొత్తగా తెరపైకి వచ్చారు. వీరిని కలుపుకుని పోరాడుతామని అనుకుంటున్నా స్పష్టత లేదు. ప్రజాబలం లేని కమ్యూనిస్టులు, గమ్యం ఎటో తెలియని పవన్ కల్యాణ్ వల్ల ఒరిగేదేమీ లేదు. వీరి ప్రయత్నాలు ఓ రకంగా బిజెపికి లాభం చేసకూర్చేవిగా ఉన్నాయి. పోరాటాన్ని సమష్టిగా ముందుకు తీసుకువెళ్దామని ప్రకటించిన పవన్ కళ్యాణ్ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నా అధికార వైసిపిని కదిలించే శక్తిగా మారడంలేదు. మొత్తంగా అటు ఎపిలో వైకాపా, టిడిపి, జనసేన, బిజెపి, లెఫ్ట్ పార్టీలు చేస్తున్నవన్నీ కూడా రాజకీయ స్వలాభం కోసమే అన్నది సుస్పష్టం. ఇకపోతే తెలంగాణలో కాంగ్రెస్ యాత్రలు చేస్తోంది. బిజెపి అవినీతిని పట్టుకుని విమర్శలకు దిగుతోంది. మొత్తంగా రాజకీయాలు ఎప్పుడు మొదలైనా ఎన్నికల సమయంలో వాటిని వేడిక్కెక్కించే దిశగా సాగుతున్నాయి. ఎన్నికల సమయం కావడంతో ప్రజలు కూడా కొంచెం ఆసక్తి



కనబరుస్తున్నారు. ఎపిలో ఎన్నికలకు రెండేళ్ల ముందు ఇప్పుడు మరోమారు విభజన హామీలపై చర్చ సాగుతోంది. చర్చతో పాటు రచ్చ కూడా మొదలయ్యింది. పార్లమెంట్ వేదికగా ఎంపిలు గళమెత్తడం, కేంద్రం పెద్దగా పట్టించుకోకపోవడం చూశాం. ఆ తరవాత వామపక్షాలు కూడా తమ బలాన్ని చాటుకునేం దుకు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎవరికివారే యమునాతీరే అన్న చందంగా ఆందోళనలు సాగాయే తప్ప ఎపి కోసం ఉమ్మడిగా కార్యాచరణ సాగలేదు. విభజన తరవాత కేంద్ర సాయం విషయంలో తెలంగాణ కూడా దగా పడింది. అనేక విషయాల్లో కనీసంగా కూడా కేంద్రం నుంచి సాయం అందడం లేదు. తెలంగాణ తరహాలో అన్ని రాజకీయ పార్టీలో కలసి ఉద్యమిస్తే తప్ప ఎపికి సంబంధించి విభజన హామీలను నెరవేర్చుకోలేమని అంటున్న వారు దానిని ఆచరించే ధోరణిలో లేరు. రాజకీయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పుడు కొత్త పాత్ర పోషించబోతున్నారన్న సూచనలు ఇచ్చారు. వైకాపా ను దించేందుకు ఓట్లు చీలిపోకుండా చూడాలని అంటున్నారు. ప్రత్యేక హోదా విషయంలో అధికార వైసిపి ఎన్ని పిల్లిమొగ్గలు వేయాలో అన్నీవేసింది. అయితే ఎప్పటికప్పుడు కేంద్రం మోసం చేసిందే తప్ప.. హోదా లేదు..ప్యాకేజీ లేదు.. అన్నది జనాలకు కూడా తెలిసిపోయింది. ఏపీకి జరిగిన అన్యాయం విషయంలో పోరాటం పేరిట రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు మళ్లీ మొదలయ్యాయి. రాష్ట్రంలో భూస్థాపితమైన పార్టీని బతికించుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా, జరిగిన అనర్థానికి తెలుగుదేశం వైఫల్యమే కారణమని చెప్పడానికి వైసీపీ ప్రయత్నాలు మొదలెట్టింది. ప్రస్తుత పరిస్థితులలో రాజకీయంగా నష్టం జరగకుండా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే ప్రయత్నాలను ముమ్మరం చేయాల్సి ఉంది. తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా సమస్యలపై పోరాడకుంటే బిజెపి ఈ రెండు రాష్ట్రాలను ఆగం చేయడం ఖాయం. బిజెపికి అధికారంమీద ఉన్న యావ సమస్యల పరిష్కారంలో లేదు. బిజెపిది ధృతరాష్ట్ర కౌగిలి అన్నది అందరికీ తెలిసిందే. ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండకుంటే అణగదొక్కి పైకెక్కడంలో బిజెపి వెనకడుగు వేయదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# ఒకరికి ఒకరం

"సగం వయస్సు అయిపోయింది. ఇంకా వీడికి ఇదేం పాడు బుద్ధి" అనుకుంటూ చీపురును ఎడమ చేత్తో సరి చేస్తూ విసుగ్గా లోపలికెళ్ళింది వనజ. ఇవేం పట్టనట్టు వారి లోకంలో వారున్నారు కాంతారావు దంపతులు. ఇద్దరికీ పెళ్ళై దాదాపు ముప్పై ఏళ్లు దాటింది. ఇంకా ఒకరిని వదలి ఇంకొకరు ఉండలేరు.

అందరూ వేళ్ళను చూసి ఈ వయస్సులో ఆ రాసుకు పూసుకు తిరగడం ఏమిటని నోళ్ళు పారేసుకునే వాళ్ళు బోలెడంత మంది. అయినా ఒకటి మను సాకుతున్నారా, మన బ్రతుకుల మనవి. ఎవరేమనుకున్నా ఈ క్షణంలో ఆనందించవలసిన చిన్న చిన్న సంతోషాలను నేను వదిలిపెట్టుకోలేము అనుకుంటున్నారు ఇద్దరూ.

కాంతారావు బాగా సంపాదించక పోయినా, పెళ్ళికి ముందే ఇల్లు గట్రా కొనుక్కుని సంసారాన్ని ప్రారంభించాడు. లక్ష్మి ఆయన జీవితంలోనికి వచ్చిన తరువాత ఇది కావాలి అది కావాలి అని అడిగింది లేదు. ఉన్న దాంట్లో సర్దుకుపోయే తత్వం ఆమెది.

పిల్లలు లేరన్న బెంగ వాళ్ళకు లేదు. కానీ సమాజానికి మాత్రం వీళ్ళను చూసి నప్పుడల్లా ఆదే భాద తెగ భాదపెడతు ఉంటుంది. అయినా వాళ్ళు ఇవేమీ పట్టించుకోరు. వాళ్ళు ఒకరి కొకరు చిన్న పిల్లలు.

........

రోజూ సాయత్రం బయటకు వెళ్ళి వచ్చే సరికి వేడి వేడి పోరల చపాతీలు చేసి పెట్టేది లక్ష్మి. వాటిని ఇద్దరూ కూర్చుని తినేసి పెందలకాడనే పడుకుండి పోయేవారు. ఆరోజు వాళ్ళింటికి అతిథి ఒకరు వచ్చారు. ఆయన వచ్చాడంటే వారికి మనసు మనసులో ఉండదు. అన్ని కుశల ప్రశ్నలు వేస్తాడు. కానీ చివరకు ఏదో ఒక అపసకునం కూసి వెళ్ళిపోతాడు. కానీ వాళ్ళ అబ్బాయి ముఖం చూసి ఆయన్ను భరిస్తుంటారు ఇద్దరును.

"ఏమ్మా లక్ష్మి మా అబ్బాయి ఉదమం ఏదో సామాన్లు తెచ్చి నట్టున్నాడే" అంటూ మెల్లగా కుర్చీలో వాలిపోయాడు.
"ఔను అన్న , ప్రసాదు ఉదయాన్నే మార్కెట్ కు వెళుతుంటే కాసిన్ని సరుకులు తెప్పించుకున్నా" అంటూ అడకనే మంచి నీళ్ళ గ్లాసు అందించింది. ప్రసాదు పక్కింట్లో ఉన్నా వీళ్ళను చూస్తే అదేందుకో అమితమైన ఇష్టం. తాను కూడా వీళ్ళ లాగా బ్రతకాలని కోరిక. భార్య పిల్లలు చక్కటి పొందికైన సంసారం అతనిది. అమ్మ చిన్నప్పుడే చనిపోయింది. నాన్న ఇంట్లో నే కాలక్షేపం.

"ఏం రామారావు ఇప్పుడేనా వచ్చింది " అంటూ భయట నుంచి వచ్చి కాళ్ళు కనుక్కోవడానికి లోనికి వెళుతూ పలకరించాడు కాంతా రావు. "ఆ.. ఆ ...." అంటు కాఫీ కప్పు చేతికందుకున్నాడు రామారావు . ముగ్గురూ ఓ చోట చేరేసరికి



పుక్కిట పురాణం మొదలైంది.
ఉన్న వాడు ఉండక "ఐనా మీకు పాలసీ ఉందా?" అన్నాడు సందేహంగా చూస్తు లేదని తలఉపాడు కాంతారావు.

'అయ్యో! వేసి పెట్టుకోవలసింది ఒకటి అసలే రోజులు బాగోలేవు. ఏరోజు ఏమి జరుగుతుందో "అంటూ ముగించేసాడు. వాళ్ళకు మామూలే..
పనిపై బయటకెళ్ళాడు కాంతారావు . పని ముగించుకుని వస్తు వస్తూ ఇంట్లోకి ఏమైనా కావాలేమో కనుక్కుందాం అని ఫోన్ చేసాడు లక్ష్మి కి. ఫోన్ రింగ్ అవుతోంది కానీ లేయడం లేదు. మరొక్క సారి చేసాడు అయినా స్పందన లేదు. ఎందుకో కాస్త కంగారు మొదలైంది మనసుకు మామూలుగా లక్ష్మి ఎంత పనిలో ఉన్నా భర్త ఫోన్ చేసే సరికి తేసేది. ఇక తీయక పోయేసరికి ఆయనకు ఇంటికి త్వరగా వెళ్ళాలన్న తోందర మొదలైంది. ఓ ఆటో పట్టుకుని ఇంటికి వచ్చేసాడు.
ఇల్లు బీగం వేసుంది ఎక్కడికెళ్ళింది అని కంగారు పడుతూ పక్కనే ప్రసాద్ వాళ్ళతో చెప్పిందేమో అని గబ గభా వాళ్ళింటికి వెళ్ళాడు. అక్కడున్న వాళ్ళ పక్కింటి ఆమె "వాళ్ళందరూ ఇప్పుడే మధుర హాస్పిటల్ కు వెళ్ళారు. లక్షమ్మ కూడా వెళ్ళింది " అంటూ గుండె గుభేలనే వార్త చెప్పింది.

"ఏమైందమ్మా " అన్నాడు కంగారుగా. "తెలీదన్నా అందరూ గభ గభ ఆటోలో వెళ్తు మీరొస్తే చెప్పమన్నారు" అంటూ ముగించింది. మనసులో ఏవేవో ఆలోచనలు మొదలైనాయి. ఆలస్యం చేయకుండా హాస్పిటల్ కు వెళ్ళాడు కాంతారావు.

అందరు ఐ.సి.యు.దగ్గర నిల్చుని ఉన్నారు . కాంతారావు ను చూసిన రామారావు టక్కున వచ్చి పట్టుకుని ఏడుస్తున్నాడు. ఏమైందో అర్థం కావడం లేదు. గుండె వేగం పెరిగిపోతోంది. ఉద్దండ పిండం లాంటి వాడు ఏడుస్తుంటే ఆయనకూ కళ్ళలో నీళ్ళుఆగడం లేదు. ఉబికి వస్తున్న నీటిని చేతి వేళ్ళతో ఆపుతున్నాడు.

ఇంతలో " ఏమైంది అన్నా, పాపకు ఏమీ కాదు. మీరు అలా భాదపడితే ప్రసాద్ వాళ్ళు ఇంకెంత బాధపడతారు ఊరుకోండి "అంటూ ఎదురుగా లక్ష్మీ. ప్రాణం లేచొచ్చినంత పనైంది కాంతారావుకి కన్నీళ్ళ వేడి తగ్గిపోయింది.
ఊరుకోమన్నట్టు సైగ చేసింది లక్షమ్మ. సరే అన్నట్టు మెల్లగా తల ఊపాడు కాంతారావు.
పాపకు చిన్న యాస్సిడెంటు. ఓ వారం రోజుల్లో ఇంటికెళ్ళి పోవచ్చు అన్నారు. ఇద్దరూ కాసింత మధ్యాహ్నం ఎంగిలి పడి కాసేపు తల వాల్చారు.
ఆరోజు ఎందుకలా ఏడ్చారు. నాకేమైనా జరిగిందనా" అంది లక్షమ్మ.

ఆపమన్నట్టు నోటిపై అరచేయి ఉంచి ఆపాడు కాంతారావు. నిజంగా పెళ్ళి ఎంత విడదీయరాని బంధమో కదా. ఎక్కడెక్కడి వాళ్ళమో, ఎప్పుడో కొన్ని సంవత్సరాల తరువాత కలిసాము . అయినా ఒకరంటే ఒకరికి ఎందుకంత ప్రేమ ఏర్పడిందో కదా.

నిజంగా ఇది అందరూ అనుకుంటున్నట్టు ఒకరిపై ఒకరు ఆధారపడి ఉండటం లేదు. ఒకరిలో ఇంకొకరై ఉంటున్నాం. పిల్లలు లేకపోతేనేం మనమే ఒకరికొకరు పసి పిల్లలం. మనకు మనమే ఓ లోకంగా ఉందాం. అంటూ చేయి తన ఎదాన వేసి మెల్లగా ప్రశాంతమైన నిద్రలోకి జారుకున్నారు.

సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట: 8639635907

# సాటిలేని మేటి జ్యోతిశ్శాస్త్ర ఘనాపాఠి భమిడిపాటి

## 6 వేల సంవత్సరాల క్యాలెండర్ రూపకర్త...

### 150 చిత్రాల కథా రచయిత-భమిడిపాటి రాధాకృష్ణ

కాలచక్రంతో పాటు గ్రహగతులనూ, జ్యోతిశ్శాస్త్రాన్నీ కూలంకషంగా అధ్యయనం చేసి అక్షరాలకూ, సంఖ్యలకూ బ్రహ్మముడులు వేస్తూ ఒక వ్యక్తి పేరులోంచి వారు పుట్టిన సమయాన్ని వెలికి తీసేందుకు తెలుగు భాషలోని అసంఖ్యాక గుణింతాలతో కూడిన ఒక నిర్దిష్ట సూత్రం రూపొందించి దాని ఆధారంగా జాతకాలను అధ్యయనం చేస్తూ జ్యోతి శ్శాస్త్రంలో ఓ వినూత్న ధోరణిని ప్రవేశపెట్టి ఆ శాస్త్రం విలువను ప్రపంచానికి అందిస్తూ ఎందరికో భవిష్యన్మార్గదర్శకం చేసింది ఒక ఆంధ్రుడేనే విషయం చాలా మందికి తెలియదు.
అప్పటి వరకూ అనుసరిస్తున్న గణన పద్ధతిలో ఖచ్చితత్వం సరిగా లేక, లోప భూయిష్టమై,
తప్పుల తడకలతో నడకలు సాగిస్తున్న ప్రపంచ కాలచక్ర గతులు సరిచేసే నిమిత్తం 45 బి.సి నుంచి 5,555 ఎ.డి వరకూ ఆంగ్ల క్యాలెండర్‌ను సరిదిద్ది సరికొత్త భమిడిపాటి కేలెండర్‌ను రూపొందించిన మేటి విజ్ఞానవేత్త మన తెలుగుబిడ్డ కావడం అది నిజంగా గర్వకారణ అంశం కాక మరేమిటి?
సూర్యుని చుట్టూ భూమి చేసే భ్రమణానికి పట్టే సమయం 365.25 రోజులంటూ ప్రపంచం అప్పటి వరకూ నమ్ముతున్న సూత్రాలను తిరగరాసి, ఈ భ్రమణానికి 365.2422 రోజులు పడుతుందంటూ గణిత సూత్రాల ఆధారంగా ఖచ్చితంగా నిరూపించి నిర్ధారించిన మహా శాస్త్రవేత్త, సాటిలేని జ్యోతిశ్శాస్త్ర మేటి ఘనా పాటి భమిడిపాటి రాధాకృష్ణ. భాషా వ్యాకరణ, ఖగోళ, గణితశాస్త్ర సూత్రాలతో అనుసంధానమై నిర్దిష్ట ఫలితాలను నిక్కచ్చిగా అందించే విజ్ఞాన గని అని నిరూపించి, తన వాస్తవిక దృక్పథాన్ని నిరూపించు కున్న వ్యక్తిత్వం ఆయన సొంతం. రాధాకృష్ణ వ్యాకరణ, ఖగోళ, గణిత శాస్త్రాలను అనుసంధానించి అధ్యయనం చేయడం ద్వారా జ్యోతిశ్శాస్త్ర మూలాలను మర్థించి అసామాన్య జ్యోతిశ్శాస్త్రవేత్తగా ప్రశంసా పాత్రులైనారు. జ్యోతిశ్శాస్త్రంలో పూర్వం నుంచీ ఉన్న ఆ శాస్త్ర గ్రంథాలైన సారావళి, బృహజ్జాతకం, పరాశర గ్రంథం, జాతక మార్తాండ, జాతక సర్వస్వం, జాతక చంద్రిక, కేరళీయం ఇత్యాది గ్రంథాల్లో నిర్దిష్ట అంశంపై పరస్పర విరుద్ధమైన ఫలితాలు పేర్కొనబడడం రాధాకృష్ణ గమనించారు. అనంతరం వాస్తవిక దక్పథంతో ఈ శాస్త్ర గ్రంథాల నిగ్గు తేల్చేందుకు 40 ఏళ్ల పైబడిన వారికి చెందిన 2,600 జాతకాలు, 72 మంది కవలల జాతకాలు సేకరించి పరిశోధించారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇంగ్లీషు కాలెండర్‌లో తప్పు ఉందని రుజువు చేసి, దానిని సరి చేసుకొనే విధానాన్ని సూచిస్తూ 1990లో "ది భమిడిపాటి కేలెండర్"ను ఆంగ్లంలో పుస్తక రూపంలో ప్రచురించారు. జపాన్, లండన్ లాంటి విదేశాల్లో ఈ క్యాలెండర్ విడుదలై, విక్రయించ బడి సంచలనం సష్టించింది. ప్రపంచంలో ఇటువంటి ప్రయత్నం ఇదే తొలిసారి కాగా ఆయన అపూర్వ కృషి... విజ్ఞులు, విమర్శకుల మన్ననలందుకుంది. ఇది ఆంధ్రులందరికీ గర్వకారణం.
తన మరణాన్ని సూచించేలా అన్యాపదేశంగా సెప్టెంబర్ 4వ తేదీన ఈ లోకాన్ని వదులుతానని ముందుగానే తన డైరీలో రాసుకున్న రాధాకృష్ణ రాతలు ఆయన నుదుటి మీద గీతలేనన్న వాస్తవాన్ని ఎవరూ ఊహించ లేకపోవడం గమనార్హం.
భమిడిపాటి రాధాకృష్ణ 24-11-1929 వ తేదీన రాజమండ్రిలో జన్మించారు. అక్కడే శ్రీ వీరేశలింగం ఉన్నత పాఠశాల లోను,



తరువాత రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలోను విద్యాభ్యాస్యం చేసి, 1949లో బీ.ఎస్సీ పట్టభద్రు లయ్యారు. తండ్రి శ్రీ కామేశ్వరరావు ఖ్యాతిగాంచిన హాస్య రచయిత కాగా... ఆయన రచనాభినివేశాన్ని తన జీన్స్‌లోనూ జీర్ణించుకున్నారు రాధాకృష్ణ. భమిడిపాటి రాధాకృష్ణ (నవంబరు 24, 1929 - సెప్టెంబరు 4, 2007) లబ్ధ ప్రతిష్టులైన నాటక, సినీ కథా రచయిత, జ్యోతిష శాస్త్ర పండితుడు, సంఖ్యాశాస్త్ర నిపుణుడు. అయన హాస్య రచయిత. "హాస్య బ్రహ్మ" భమిడిపాటి కామేశ్వరరావు కుమారుడు.
రాధాకృష్ణ బహుముఖ ప్రజ్ఞశాలి. ఆయన మొదటి రచన భజంత్రీలు నాటిక. దీన్ని మొదటిసారిగా 25-2-1950 వ తేదీన రాజమండ్రిలో ఆర్ట్స్ కాలేజి పూర్వ విద్యార్థి వార్షికోత్సవ సందర్భంలో ప్రదర్శించారు. అయన 3 నాటకాలు, 6 నాటికలు రచించగా ప్రతీ ఒక్కటీ వెయ్యి ప్రదర్శనలకి పైగా ప్రదర్శింపబడి నాటకరంగ ఖ్యాతిని ఇనుమడింప చేశాయి. అవి కన్నడ, తమిళ, హిందీ భాషల్లోకి అనువాదం అయినాయి. "ఇదేమిటి, కీర్తిశేషులు, మన స్తత్వాలు, భజంత్రీలు, దంత వేదాంతం" వంటి నాటికలు, నాటకాలు వ్రాశారు. రావుగోపాల రావు 'కీర్తిశేషులు' లోని ఒక పాత్ర ధరించడం ద్వారా గుర్తింపు తెచ్చుకుని సినీ పరిశ్రమలోనూ అడుగు పెట్టాడు. 28-1-1952న రాజమండ్రిలో జరిగిన సన్మాన సభలో, ఆ సభకి అధ్యక్షత వహించిన శ్రీ అక్కినేని నాగేశ్వర రావు ఆధ్వర్యాన, రాధాకృష్ణకు "దృశ్య కావ్య ధురీణ" అనే గౌరవ పురస్కారం జరిపారు. నిర్మాత దుక్కిపాటి మధుసూదన రావు ప్రోద్బలంతో సినీ రంగంలోకి ప్రవేశించి 150 సినిమాలకు కథలందించారు. ఇందులో కె.విశ్వనాథ్ తొలి చిత్రమైన "ఆత్మగౌరవం" కూడా ఉంది. బ్రహ్మచారి, కథానాయకుడు, కీర్తిశేషులు, మరపురాని కథ, విచిత్ర కుటుంబం, పల్లెటూరి బావ, ఎదురులేని మనిషి, గోవుల గోపన్న, సీతారామ కళ్యాణం, నారీనారీ నడుమ మురారి, కాలేజీ బుల్లోడు వంటి వాటితో సహా తెలుగు పలు చిత్రాలకు కథలు వ్రాశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ లకు ఆయన సన్నిహితులు. 1994 తర్వాత క్రమంగా ఆయన సినిమా రంగానికి దూరమయ్యారు. తనకు ఎంతో ఇష్టమైన గణిత రంగంపై మక్కువ చూపారు. భమిడిపాటి రాధాకృష్ణ క్యాలెండర్ పేరిట క్రీస్తుపూర్వం 45 నుంచి క్రీస్తుశకం 5555 వరకు అంటే ఆరు వేల సంవత్సరాల క్యాలెండర్ రూపొందించారు. జ్యోతిష రంగంలో కూడా ఆయనకు పట్టు ఉంది. సంఖ్యాశాస్త్ర పరంగానే కాకుండా చిన్నారుల నామకరణ సమయంలో బియ్యంలో రాసే అక్షరాలను బట్టి కూడా ఆయన జాతకాలు చెబుతారనే పేరు సంపాదించు కున్నారు. ఆయన 79 సంవత్సరాల వయస్సులో రాజమండ్రిలో మరణించారు. భజంత్రీలు, దంత వేదాంతంబీ కీర్తిశేషులుబీ మన స్థత్వాలుబీ తరం-అంతరంబీ తదితర నాటకాలను ఆయన రచించారు. ఆత్మ గౌరవం (1965) (డైలాగ్స్ రచయిత)బీ మరపురాని కథ (1967)బీ కథానాయకుడు (1969)బీ అల్లుడే మేనల్లుడు (1970)బీ ఆడ జన్మ (1970)బీ బొమ్మా బొరుసా (1971)బీ రామ రాజ్యం (1973)బీ ఆడపిల్లల తండ్రి (1974)బీ అల్లుడొచ్చాడు (1976)బీ పొగరు బోతు (1976)బీ మనిషి రోడ్డున పడ్డాడు (1976)బీసాహస వంతుడు (1978)బీ షోకిల్లా రాయుడు (1979)బీ నారి నారి నడుమ మురారి తదితర చిత్రాలకు సంభాషణలు రాశారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# "సార్! మోర్దోపోడు అంటే ఏంది?"




దాదాపు ఇరవై ఏళ్ల కిందటి ముచ్చట. అప్పుడు నేనూ,ఫిజిక్స్ లెక్చరర్ బండి చంద్రశేఖర్ సార్..ఇలా
ఇంకా కొంతమందిమి కరీంనగర్ సైన్సు వింగ్ కాలేజీలో పనిచేస్తున్నాం.లంచ్ టైంలో ఫిజిక్స్ ల్యాబ్ లో బాక్సులు తీసుకుని వెళ్ళేవాళ్ళం కనుక భోజనాలు చేసేవాళ్ళం.తత్వాది ప్రమోద్ గారు మేమూ కలిసే.సుశీల్ సార్ వూరకే వచ్చే వారు పిచ్చాపాటీ కోసం. ఓనాడు ఇలా భోజనం చేస్తూవుండగా ఖైరుద్దీన్ సార్ వచ్చి "సార్!మోర్దోపోడు అంటే ఏంది?"అనడిగాడు.
"అది ఉర్దూ పదం కాదా?"అన్నాన్నేను.ఆయన కాదు అన్నాడు.అంతా ఆలోచనలో పడ్డాం.
నేను"మోర్దోపు"లోని "ర్దో"లోకి తొంగి చూసాను.అది "రుదో,రదో,రిదో,ర్ దో"లు గా గోచరిస్తున్నది."రదో"...
ఐతేనే మోరదోపుగా విడివడి మోర అంటే ముఖం
అనే అర్థం స్ఫురిస్తుంది.
మరి...దోపు ఏమిటి?అది..
తోపు ఐవుంటుంది అని భావించాను.తోపు అంటే ముఖాన్ని అటూ ఇటూ ఏ పని చెప్పినా చేసేది లేదని తిప్పటం..అనుకున్నాను.
నిజమే!తెలగాణల మొండి మనుషులనూ,ఎడ్లనూ వుద్దేశించి "మోర్దోపోడు, మోర్దోపెద్దు"...ఇలాంటి వాక్యాలున్నై.అర్థనిర్ణయం చేసేటప్పుడు నిఘంటువు బాగా ఉపయోగపడ్తుంది.
శబ్దరత్నాకరం చూసాను.అందులో మోరత్రోపు అని నిక్షేపంగా వుంది.త్రోపు లోని రావత్తు పోవటం ప్రాత విషయమే కదా.ఎంతో సంతోషంగా ఖైరుద్దీన్ సారుకు విషయం తెలిపాను.
ప్రజలు మాట్లాడుకునే మాటలు శ్రద్ధగా విన్నపుడు ముఖ్యంగా నిరక్షరాస్యులైనవాళు ్ళ,గ్రామీణులు,స్త్రీలు వెనుక పడవేయబడ్డ ప్రాంత ప్రజలు.. మాట్లాడుతున్న మాటల్లోకి మనమంతా పెద్ద మనస్సు తో తొంగిచూడ గలిగితే గంపలకొద్దీ మాటలమూటలు దొరుకుతాయి.
అందుకే నేను తెలంగాణ కొత్త పదాలకు ఓ చెవిని అన్నవరానికి,మరో చెవి జూకంటికి ఇస్తానపుడపుడు.

-నలిమెల భాస్కర్, 28-07-2022

# ఎపిలో మారుతున్న సమీకరణాలు

## వైసిపి లక్ష్యంగా బిజెపి దూకుడు.. వైసిపిని కలవరపెడుతున్న బిజెపి తీరు

అమరావతి,సెప్టెంబర్3 : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైసిపి పార్టీని దెబ్బతీయడం లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. దానిపై అవినీతి ముద్ర వేయడం ద్వారా లబ్దిపొందాలని చూస్తోంది. అయితే ప్రస్తుత అనుకూల పరిస్థితులను టిడిపీ తనకు అనుకూలంగా ఏ మేరకు మార్చు కుంటుందో వేచిచూడదాల్సిందే. అదే సమయంలో టిడిపి,జనసేనలతో కలసి ఫ్రంట్‌గా ముందుకు వెళ్లడం ద్వారా వైసిపిని దెబ్బకొట్టాలన్న ప్లాన్ కూడా నడుస్తోంది. పైకి వైసిపి బిజెపితో కలసి ఉన్నట్లు కనిపించినా అధికరాం కోసం బిజెపి ఎంతకైనా తెగించి, జగన్‌ను పక్కన పెట్టడం ఖాయం. అందుకే జనసేన, టిడిపిలతో కలసి పోరాడడానికి బిజెపి మాస్టర్ ప్లాన్ వేసిందన్న చర్చ ఇప్పుడు సాగుతోంది. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని తపిస్తున్న బిజెపి ఈ పరిస్థితులను తనకు సానుకూల పరిణామంగా మార్చుకునేలా ప్రయత్నాలు చేస్తోంది. ఎన్నికలకు ఇంకా ఎంత లేదన్నా ఏడాదిన్నర సమయం ఉంది. ఈ లోగా ప్రభుత్వంపై మరింత వ్యతిరేకత పెరుగుతుంది తప్పతగ్గదు. ఈ లెక్కన చూసుకున్నా వైసిపికి వచ్చే ఎన్నికల్లో అనుకూల వాతావరణం ఉంటుందా అన్నది కూడా ముఖ్యమే. బిజెపి లెక్క ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లను ఈ కూటమి భారీ ఎత్తున దక్కించుకునే అవకాశం ఉందని సర్వేలో తేలింది. అందుకేనేమో టిడిపి, బిజెపి వైఖరుల్లో మార్పు కనిపిస్తోంది. బిజెపి కూడా వైసిపితో అమీతుమీ అన్న రీతిలో వ్యవహరిస్తోంది. ఇటీవల పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు గట్టిగానే ఘాటుగానే విమర్శలకు పదను పెడుతున్నారు. ఏపీకి అన్యాయం చేసిన కాంగ్రెస్‌తో కలిసి టీడీపీ చేసిన ప్రయత్నాలు వికటించాయి. ఈక్రమంలో దూకుడు పెంచిన బిజెపి ప్రయత్నాలు ఫలిస్తాయా లేదా అన్నది చూడాలి. ఇక వైకాపా ప్రయత్నాలు మరో రకంగా ఉన్నాయి. టిడిపిని, బిజెపిని ఎండగడుతూ క్షేత్రస్థాయిలో దూసుకుని పోతోంది. నగదు బదిలీలు రక్షస్తాయని ఆశిస్తోంది.

## బోధన్ పట్టణంలో దారుణం

కన్నకూతరిపైనే తండ్రి అత్యాచారం

నిజామాబాద్,సెప్టెంబర్3: దారుణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మానవత్వం మంటగలుస్తోంది. తండ్రులు కన్న కూతుర్లపైనే కామాంధులుగా మారుతున్నారు. కొందరు తండ్రుల ప్రవర్తనతో సమాజం తలదించుకునేలా తయారవుతోంది. తాజాగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. 12 ఏళ్ల కన్న కూతురిపై తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. అయితే కొద్ది రోజులుగా బాలిక ప్రవర్తనలో మార్పులు గమనించిన తల్లి కూతురిని అడగడంతో అసలు విషయం బయటకు వచ్చింది. దీంతో బాలిక తల్లి పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు పోలీసులు. బాలికను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు పోలీసులు. ఇలాంటి కామాంధులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కన్న కూతురుపైనే ఇలాంటి దారుణానికి పాల్పడటం క్షమించరాని నేరమని, కఠినంగా శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలంటున్నారు.

## ఆపరేషన్లు వికటించి నలుగురు చనిపోయినా చలనంరాదా?

సిఎం కెసిఆర్‌కు కోదండరామ్ డిమాండ్

హైదరాబాద్,సెప్టెంబర్3: పరిపాలన చేతగాకపోతే పదవి నుంచి దిగిపోవాలని సీఎం కేసీఆర్ ను టీజేఎస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. కు.ని ఆపరేషన్ వికటించి మృతి చెందిన కుటుంబాలను శనివారం కోదండరాం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు చనిపోవడం దురదృష్టకరమన్నారు. కేసీఆర్ అసమర్థ పాలనకు ఈ ఘటన ఉదాహరణ అని అన్నారు. వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం 3 శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసోందన్న ఆయన... అలా అయితే మౌళిక సదుపాయాలు ఎలా మెరుగుపడుతాయని ప్రశ్నించారు. హడావుడిగా 34 మందికి ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ఆపరేషన్ తర్వాత పేషెంట్లకు సరియైన మందులు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ ఘటనకు ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు, సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహించాలన్న కోదండరాం... హరీశ్ రావును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జాతీయ రాజకీయాలు పక్కను పెట్టి... ముందు రాష్ట్ర సమస్యలపై కేసీఆర్ దృష్టి పెట్టాలని తెలిపారు. కేసీఆర్ అవినీతికి పాల్పడుతున్నారన్న కోదండరాం... ఇప్పటికే ఈఎస్ఐ కుంభకోణంలో కేసీఆర్ పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

## ఈటెల రాజేందర్‌కు తరుణ్ చుగ్ పరామర్శ

హన్మకొండ,సెప్టెంబర్3: హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్ తరుణ్ ఛుగ్ పరామర్శించారు. ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య (104) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం తరుణ్ ఛుగ్,కిషన్ రెడ్డి సహా పలువురు ఈటల రాజేందర్ ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల సంతాప పత్రాన్ని ఈటల రాజేందర్‌కు అందజేశారు. అనివార్య కారణాల వల్ల ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాలేకపోతున్నారని, ఈ క్రమంలోనే తనతో సందేశం పంపించారని తెలిపారు. కాగా... బీజేపీ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య (104) ఆగస్టు 22న అనారోగ్యంతో మృతి చెందారు. మల్లయ్యకు ఎనిమిది మంది సంతానం. ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. ఈటల రాజేందర్ రెండో కుమారుడు. చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లయ్యను హైదరాబాదులోని ఆర్వీఎం ఆస్పత్రి మెడికల్ కాలేజీలో చేర్పించి చికిత్స అందించారు. అయితే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఇటీవల కన్నుమూశారు.

## కలెక్టర్‌తో ఇలాగే వ్యవహరిస్తారా

మంత్రి నిర్మల తీరుపై ఎంపి రంజిత్ ఆగ్రహం

హైదరాబాద్,సెప్టెంబర్3: ఆయుష్మాన్ భారత్‌లో కేంద్ర, రాష్ట్రాల వాటా ఎంత అని ఓ ఐఏఎస్ అధికారిని ప్రశ్నించడంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను టీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి తప్పు బట్టారు. రాజేంద్రనగర్ బండ్లగూడలో నిర్వహించిన పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన తెలంగాణలో కేంద్ర మంత్రులు సైతం నీచమైన, దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, త్వరలోనే వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు. కేంద్రమంత్రి సీతారామన్ ను పార్లమెంటులో నిలదీస్తామని తెలిపారు. సీతారామన్ తప్పుగా మాట్లాడారు కాబట్టే మీడియా ముందుకు రాలేదని ఎంపీ రంజిత్ రెడ్డి ఆరోపించారు. పార్లమెంట్ సాక్షిగా చాలా సార్లు కేంద్ర, రాష్ట్రాల వాటా ఎంత అని ప్రశ్నించినా కేంద్ర మంత్రులు దాట వేశారని వ్యాఖ్యానించారు. రూ.3500 కోట్లు ఖర్చు పెడుతున్నామంటున్న కేంద్రం దానికి సంబంధించిన సాక్ష్యాలు చూపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నోరు పారేసుకుంటున్న బీజేపీ నాయకులకు పార్లమెంట్ లోనే జవాబు చెబుతామన్నారు.

## రాంగోపాల్‌పేటలో పేలుడు: ఇల్లు ధ్వంసం

హైదరాబాద్,సెప్టెంబర్3: సికింద్రాబాద్ రాంగోపాల్ పేట్‌లోని ఓ ఇంట్లో పేలుడు సంభవించింది. అపార్ట్‌మెంట్‌లోని మొదటి అంతస్థులో సంభవించిన పేలుడు ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యింది. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు సందీప్, అను ఇద్దరికి గాయాలవ్వగా సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రికి ఆసుపత్రికి తరలించారు. దంపతులిద్దరిని నేపాల్ వాసులుగా గుర్తించారు. 20రోజుల క్రితమే హైదరాబాద్ వచ్చిన ఈ జంట ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు. సికింద్రాబాద్ పేలుడు ఘటనను పోలీసులు నిర్ధారించారు. గ్యాస్ లీక్ అవ్వడం వల్ల పేలుడు జరిగినట్లు తెలిపారు. సిలిండర్ లీక్ కావడంతో రూమ్ అంతా గ్యాస్ నిండినట్లు, వంట చేయడం కోసం గ్యాస్ వెలిగించడంతో సిలిండర్ పేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఘటనా స్థలంలో క్లూస్ టీం తనిఖీలు చేపట్టింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై ఫోకస్

- పోలవరం తదితర అంశాలను ప్రస్తావించిన ఎపి మంత్రులు
- ఉభయులు కలసి పరిష్కరించుకోవాలన్న అమిత్‌షా
- దక్షిణాదిలోనూ బీజేపీకి ఆదరణ పెరుగుతోందన్న అమిత్‌షా
- విభజన సమస్యలను పరిష్కరించాలి
- తెలంగాణ అనేక విజయాలు సాధించింది
- మండలి సమావేశంలో మంత్రి మహ్మూద్ అలీ




తిరువనంతపురం,సెప్టెంబర్3: విభజన సమస్యలు ఉభయ తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా పరిష్కరించుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచించారు. దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ కేరళ రాజధాని తిరువనంతపురంలో శనివారం సమావేశమైంది.

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో వివిధ రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. తెలంగాణ నుంచి హోంమంత్రి మహ్మూద్ అలీ హాజరయ్యారు. అలాగే తమిళనాడు సిఎం స్టాలిన్, కర్నాటక సిఎం బొమ్మై, కేరళ సిఎం పినరయ్ విజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విభజన సమస్యలను మంత్రులు ప్రస్తావించారు. అలాగే తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని కోరారు. రెవెన్యూ లోటు గ్రాంట్, 7 జిల్లాల ప్యాకేజీ నిధులు, రామాయపట్నం పోర్టు, భోగాపురం ఎయిర్‌పోర్టు గురించి సైతం ప్రస్తావించారు. మరోవైపు ఈ సమావేశానికి తెలంగాణ తరపున హోంమంత్రి మహమూద్ ఆలీ, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీరు ఏపీ, తెలంగాణ మధ్య విద్యుత్ బకాయిలు, విభజన సమస్యలు, కృష్ణా జలాల పంపిణీ, నీటిపారుదలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ భారతదేశం నుంచి కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలకు భవిష్యత్తు బీజేపీ పార్టీనేనని పేర్కొన్నారు. అలాగే.. ప్రపంచం నుంచే కమ్యూనిస్ట్ పార్టీలు కనుమరుగవుతున్నట్లు చెప్పారు. 'భారత్ నుంచి కాంగ్రెస్ అంతరించిపోతోంది. అలాగే కమ్యూనిస్ట్ పార్టీ సైతం ప్రపంచం నుంచే కనుమరుగవుతోంది. కేరళలో ఒక్క బీజేపీ పార్టీకే భవిష్యత్తు.' అని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. వెనకబడిన తరగతులు, మైనారిటీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీలు ఎప్పుడూ పని చేయలేదని విమర్శించారు. వారిని కేవలం ఓటు బ్యాంకులాగే చూశారని దుయ్యబట్టారు. దేశం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను కాంగ్రెస్ విస్మరించిందన్నారు. అందుకే వారి పాలనలో భారతరత్న ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుండి వినూత్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడంలో ముందుందని కౌన్సిల్ సమావేశంలో హోంమంత్రి మహ్మూద్ అలీ ప్రస్తావించారు. నీటిపారుదల అభివృద్ధి, పెట్టుబడిదారులకు అత్యంత స్నేహపూర్వక వ్యవస్థ ప్రవేశాపెట్టడం, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడం, రైతులకు పెట్టుబడి మద్దతు మొదలైనటువంటి అనేక కార్యక్రమాల కారణంగా, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకంగా ,స్థిరంగా ఉండడం గమనించదగ్గ హర్షణీయ విషయం అన్నారు. కోవిడ్ మహమ్మారి ప్రతికూల ప్రభావం ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రస్తుత ధరల ప్రకారం 2020-21లో 1.21శాతం సానుకూల వృద్ధిని నమోదు చేయడాన్ని బట్టి ఇది స్పష్టమవుతుందన్నారు. అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించడంలో కౌన్సిల్ ప్రశంసనీయమైన పని చేస్తోందన్నారు. సమావేశపు ఎజెండాలో పేర్కొన్న అంశాలన్నీ ముఖ్యమైనవే అయినప్పటికీ, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో అనవసర జాప్యం పట్ల తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఆందోళన చెందుతోందన్నారు. భారత దేశంలో, తెలంగాణ రాష్ట్రం అవతరించి ఎనిమిదేళ్ళు పైగా గడిచింది. కొత్త రాష్ట్రం ఏర్పడటం అనేది, ఉద్యోగుల విభజన, ప్రభుత్వ ఇతర సంస్థల ఆస్తులు -అప్పులకు సంబంధించిన వివిధ సమస్యలను తెరపైకి తెస్తుందని మనకి తెలుసు. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి లోబడి అన్ని సమస్యల పరిష్కరించడానికి, తెలంగాణ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖతో శ్రద్ధగా పనిచేస్తోంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, వివిధ క్లిష్టమైన సమస్యలపై రెండు రాష్ట్రాలకు మార్గనిర్దేశం చేస్తోంది. రెండు రాష్ట్రాల ప్రయోజనాల దృష్ట్యా, ఈ ప్రక్రియ వేగవంతం అవుతుందని ఆశిస్తున్నాను. ఈరోజు చర్చలు, అదే స్ఫూర్తితో పెండింగ్‌లో ఉన్న సమస్యలు సకాలంలో పరిష్కారం కావడానికి దోహదపడుతాయని నేను ఆశిస్తున్నాను. తెలంగాణకు సంబంధించిన ప్రతి ఎజెండా అంశానికి సంబంధించి నేను మౌఖికంగా స్పందిస్తాను .మా రాష్ట్రం అభిప్రాయాలుగా రికార్డుల్లోకి నమోదు చేయగల వివరణలను వ్రాతపూర్వకంగా సమర్పిస్తానని అన్నారు. సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించినందుకు అమిత్ షాకు రాష్ట్రం తరపున తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రసిద్ధ శ్రీ పద్మనాభ స్వామి ఆలయం ఉన్న ఈ పవిత్ర నగరంలో జరిగిన ఈ సమావేశానికి, సాదరమైన ఆతిథ్యం మరియు అద్భుతమైన ఏర్పాట్లను అందించినందుకు గౌరవనీయులైన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గారికి కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మహ్మూద్ అలీ అన్నారు. తిరువనంతపురంలో జరిగిన 30వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ హోం మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ , స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, నీటి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ బి.హరి రామ్, ట్రాన్స్కో జె ఎం డి సి. శ్రీనివాస రావు, అడిషనల్ డి జి పి స్వాతి లక్రా తదితరులు సమావేశంలో మాట్లాడారు.

# కలెక్టర్ జితేశ్ పాటిల్‌కు మంత్రి కేటీఆర్ అండ

- కష్టపడే అధికారులకు బీజేపీ నేతల బెదిరింపులు
- ట్విట్టర్ వేదికగా నిర్మలా సీతారామన్‌పై కేటీఆర్ ధ్వజం
- థాంక్స్ టు తెలంగాణ బోర్డులు పెట్టాలి: కేటీఆర్
- అభివృద్ధిని విస్మరించి బొమ్మల పంచాయతా?
- రేషన్‌షాపుల్లో జీఎస్టీ బొమ్మ పెట్టాలి
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్



హైదరాబాద్,సెప్టెంబర్3: కామారెడ్డి కలెక్టర్ జితేశ్ పాటిల్‌కు మంత్రి కేటీఆర్ అండగా నిలిచారు. కలెక్టర్‌తో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవర్తించిన తీరు తనను భయపెట్టిందని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే అధికారులను ఇలాంటి రాజకీయ నేతలు నిరుత్సాహపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భాజపా నాయకుల ప్రవర్తనతో ఐఏఎస్ అధికారులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ గౌరవప్రదమైన ప్రవర్తనకు కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. కష్టపడి పనిచేసే ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులను ఇలాంటి రాజకీయ నేతలు నిరుత్సాహపరుస్తున్నారని మండిపడ్డారు. దీనిపై కేటీఆర్ ట్విటర్ వేదికగా స్పందిస్తూ కేంద్రమంత్రిపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం కామారెడ్డి జిల్లా బీర్కూర్‌లో పర్యటించారు. ఈ క్రమంలనే బీర్కూర్‌లో రేషన్ దుకాణాన్ని సందర్శించారు. ప్రజలకు ఇస్తున్న రేషన్ వివరాలను కలెక్టర్ జితేష్ పాటిల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద ఎంత బియ్యం పంపిణీ చేశారని ప్రశ్నించారు. పేదలకిచ్చే బియ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ఖర్చు చేస్తున్నాయో చెప్పాలని లబ్దిదారుల ముందే నిలదీశారు. కేంద్ర, రాష్ట్ర వాటాలు ఎంతో చెప్పాలంటూ లబ్దిదారుల ముందు కలెక్టర్‌ను నిలదీశారు. పాలనాధికారి సమాధానం చెప్పక పోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.రేషన్ బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.30 రూపాయలు ఇస్తుంటే.. రాష్ట్రం కేవలం రూ.5 ఖర్చు చేస్తుందని నిర్మల అన్నారు. ప్రజలకు అసలు విషయం చెప్పాలనే పర్యటిస్తున్నట్లు వెల్లడించారు. రేషన్ దుకాణం వద్ద పెట్టిన ఫ్లెక్సీలో ప్రధాని ఫొటో లేకపోవడంపై కలెక్టర్‌ను ప్రశ్నించారు. మోదీ ఫొటో ఎందుకు పెట్టలేదని నిలదీశారు. మరోసారి వచ్చేసరికి ప్రధాని ఫొటో ఉండాలని నిర్మలా సీతారామన్ ఆదేశించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నిర్మల వ్యాఖ్యలపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. కేంద్రం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో తెలంగాణ వాటా ఉందని పేర్కొన్నారు. కేంద్రానికి తెలంగాణ రూపాయి ఇస్తే.. కేంద్రం నుంచి రాష్ట్రానికి 46 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని పీడీఎస్ దుకాణాల వద్ద థ్యాంక్స్ టు తెలంగాణ అని బ్యానర్లు పెట్టే సమయం వచ్చిందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య బొమ్మల పంచాయితీ తప్ప అభివృద్ధి కనిపించడంలేదని కాంగ్రెస ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ షాపుల్లో నేతల బొమ్మలు కాదని.. జీఎస్టీ బొమ్మ పెట్టాలన్నారు. రెండు ప్రభుత్వాలు దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడేసేందుకు పోటీ పడుతున్నాయని ఆయన మండిపడ్డారు. రేషన్ షాపుల్లో నేతల బొమ్మలు కాదని.. జీఎస్టీ బొమ్మ పెట్టాలన్నారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.

ప్రజలపై ఈ ఎనిమిదేళ్లలో జీఎస్టీ ద్వారా రూ.3లక్షల కోట్ల భారం పడిందని చెప్పారు. జీఎస్టీ వల్ల ప్రజలకు పన్నుల భారం తప్పితే మరో ప్రయోజనం లేదన్నారు. రైతుబంధు సాకుతో ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలన్నింటిని ఆపేశారని విమర్శించారు. 2014కు ముందున్న వాటిని నిలిపివేసి పేర్లు మార్చి గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. సెప్టెంబర్ 17పై బీజేపీ, టీఆర్ఎస్ రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయని జీవన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ విలీనంపై మాట్లాడే అర్హత కాంగ్రెస్ కే ఉందని అన్నారు. సీబీఐని రాష్ట్రాల్లోకి అనుమతించొద్దని కేసీఆర్ అనడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. సీబీఐ విచారణ వద్దంటే.. రాష్ట్రంలో సీఐడీ విచారణ కూడా జరగొద్దని అన్నారు. టీఆర్ఎస్,బీజేపీ ప్రజా సమస్యలు పక్కన పెట్టి రేషన్ కార్డులపై బొమ్మల కోసం గొడవ పడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడానికే కేసీఆర్ జాతీయ పార్టీ పేరుతో డ్రామాలు ఆడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తారని భావించడం లేదని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

# షేక్‌పేట మాజీ తహసీల్దార్ సుజాత మృతి

హైదరాబాద్,సెప్టెంబర్3:
షేక్‌పేట మాజీ తహసీల్దార్ సుజాత గుండెపోటుతో మరణించారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సుజాత.. వారం క్రితం నిమ్స్ దవాఖానలో చేరారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి గుండెపోటు రావడంతో మృతిచెందారు. బంజారాహిల్స్‌లోని కోట్ల రూపాయల విలువైన భూ వివాదం కేసులో చిక్కుకున్న ఆమె.. 2020 జూన్‌లో ఆదాయానికి మించి ఆస్తుల కేసులు అరెస్టయిన విషయం తెలిసిందే. కాగా, సుజాత జైలులో ఉండగానే అదే నెలలో ఆమె భర్త అజయ్ ఆత్మహత్య చేసుకున్నారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లోని ఓ భూవివాదంలో లంచం ఆరోపణలపై తహసీల్దార్ సుజాతను 2020 జూన్ 8న పోలీసులు అరెస్టు చేశారు. ఖాలీద్ అనే వ్యక్తి నుంచి ఆమె లంచం తీసుకున్నట్లు ఆధారాలు లభించడంతో పాటు, ఆమె ఇంట్లో తనిఖీలు చేపట్టిన ఏసీబీకి రూ.30 లక్షల నగదు, బంగారు ఆభరణాలు దొరికాయి. వాటికి సంబంధించి ఎమ్మార్వో సరైన ఆధారాలు చూపకపోవడంతో.. భూవివాదం కేసు వ్యవహారంలో ఆమె పాత్రను గుర్తించిన పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఆమెది ఆత్మహత్యా? గుండెపోటా..? అనేది పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. గతేడాది ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సుజాత అరెస్టయ్యారు. సుజాత జైలులో ఉన్నప్పుడే.. ఆమె భర్త అజయ్ ఆత్మహత్య చేసుకున్నారు. ఆ తర్వాత ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారు. ప్రస్తుతం ఆమె మృతదేహం నిమ్స్ ఆస్పత్రిలో ఉంది. ఇదే కేసు విషయంలో బంజారాహిల్స్‌లో పనిచేస్తున్న రవీందర్ నాయక్.. బాధితుడి నుంచి రూ. 3 లక్షలు డిమాండ్ చేసి రూ. లక్ష 50 వేలు తీసుకున్నాడు. మళ్లీ కేసు నుంచి తప్పించాలంటే మరో రూ. 3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సై రవీందర్ నాయక్‌పై కూడా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు... దర్యాప్తు చేపట్టారు. అనంతరం షేక్‌పేట తహసీల్దార్ సుజాత ఇంట్లోను సోదాలు చేసిన అధికారులు కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సుజాత ఇంట్లో తీవరనివిషాదం నిండింది. భర్తతో పాటు,ఆమె కూడా తనువు చాలించడం దారుణం.

## విమోచన దినోత్సవంపై కాంగ్రెస్‌లో భిన్నస్వరాలు

ఘనంగా నిర్వహించాలన్న సిఎల్పీ నేత భట్టి
రాజకీయం కోసమే ఉత్సవాలు అంటోన్న విహెచ్

హైదరాబాద్,సెప్టెంబర్3: తెలంగాణ విలీన దినోత్సవాలపై కాంగ్రెస్‌లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఈ ఉత్సవాల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఘనంగా నిర్వహించాలని సిఎల్పీ నేత భట్టి అభిప్రాయపడగా అదంతా రాజకయాం అంటూ సీనియర్ నేత విహెచ్ కామెంట్ చేశారు. విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం ఘనంగా చేపట్టాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...



సెప్టెంబర్ 17 నాడు తెలంగాణ రాచరిక పాలన నుంచి స్వాతంత్రం వచ్చిన రోజన్నారు. 1947, ఆగస్టు 15న బ్రిటిష్ రాచరిక పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం వస్తే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రానికి నిజాం రాచరిక పాలన నుంచి స్వాతంత్రం వచ్చిందని వెల్లడించారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌లు తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకున్నారని తెలిపారు. దేశంలో స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఏడాది పాటు జరిగినట్టే తెలంగాణలో కూడా ఏడాది పాటు తెలంగాణ విలీన వజ్రోత్సవాలు ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు పోరాట యోధులను సన్మానించాలన్నారు. అయితే విలీనోత్సవాలపై విహెచ్ భిన్నంగా స్పందించారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే బీజేపీ తెలంగాణ విమోచన దినం నిర్వహిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎనిమిదేళ్ల తర్వాత బీజేపీకి విమోచన దినం ఎందుకు గుర్తుకు వచ్చిందని ప్రశ్నించారు. బీజేపీ, టీఆర్ఎస్‌ల మధ్య సంబంధాలు బాగున్నప్పుడు విమోచన దినం నిర్వహించాలని అనిపించలేదా? అని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే టీఆర్ఎస్ అవినీతి అక్రమాలు బయటపెట్టి, వాళ్లను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ అయినా బీజేపీ నెరవేర్చిందా? అని ప్రశ్నించారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 17న ఈ రెండు పార్టీలు చేస్తోంది నాటకంలో భాగమేనన్నారు. అమాయక ప్రజలను మోసం చేసేందుకు బీజేపీ కొత్త డ్రామాలకు తెర లేపుతోందన్నారు. అన్ని రంగాల్లో ధరలను పెంచటం తప్ప ప్రధాని నరేంద్ర మోదీ ఒక్క మంచి పని కూడా చేయలేదని వి.హనుమంతరావు ఆరోపించారు.

## నితీశ్ కుమార్‌కు భాజపా షాక్

మణిపూర్‌లో ఐదుగురు ఎమ్మెల్యేలు భాజపాలో చేరిక
ఆరుగురిలో ఐదుగురి చేరికతో విలీనం ప్రకటన
ధృవీకరించిన మణిపూర్ అసెంబ్లీ స్పీకర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్3: బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ నేత నితీశ్ కుమార్‌కు భారీ షాక్ తగిలింది. మణిపూర్‌లో జేడీయూకు చెందిన మెజారిటీ ఎమ్మెల్యేలు.. భాజపాలో చేరారు. దీంతో జేడీయూ శాసనపక్షం భాజపాలో విలీనమైంది. నితీశ్‌కు చెందిన జేడీయూ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు భాజపాలో చేరారు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో జేడీయూకు ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందులో ఐదుగురు భాజపా తీర్థం పుచ్చుకున్నారు. మూడింట రెండింట మంది ఎమ్మెల్యేలు భాజపాలో చేరిన నేపథ్యంలో.. జేడీయూ శాసనపక్షాన్ని.. భాజపాలో విలీనం చేస్తున్నట్లు ఆ రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ప్రకటించారు. వీరికి పార్టీ ఫిరాయింపులు చట్టం వర్తించదని అన్నారు. ఈ ఘటన రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. తమ పార్టీ శాసనసభ్యులను భాజపాలో చేర్చుకోవడం రాజ్యాంగ విరుద్ధమని జేడీయూ ఆరోపించింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ 38 స్థానాల్లో పోటీ చేసి.. ఆరు స్థానాల్లో విజయం సాధించింది. గెలిచిన వారిలో ఒక ఎమ్మెల్యే తప్ప మిగతావారందరూ భాజపాలో చేరారు. పార్టీ ఫిరాయించిన జేడీయూ ఎమ్మెల్యేల్లో కెహెచ్ జోయ్‌కిషన్, ఎన్ సనాతే, మహ్మద్ అచ్చుబుద్దీన్, ఏఎం ఖౌటే, తంగ్జామ్ అరుణ్ కుమార్ ఉన్నారు.ఏఎం ఖౌటే, అరుణ్ కుమార్ గత అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నుంచి టికెట్ ఆశించారు. అయితే భాజపా వారికి టికెట్ ఇవ్వకపోవడం వల్ల జేడీయూ నుంచి ఎన్నికల బరిలో దిగి గెలుపొందారు. కొన్ని రోజుల క్రితం అరుణాచల్ ప్రదేశ్‌లో జేడీయూకు ఉన్న ఏకైక శాసనసభ్యుడు భాజపాలో చేరారు. ఇటీవల బిహార్‌లో భాజపాతో తెగదెంపులు చేసుకుని ఆర్జేడీ కూటమితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు నితీశ్ కుమార్. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు జరగడం గమనార్హం. మణిపూర్ లో ఐదుగురు జేడీ యూ ఎమ్మెల్యేలు బీజేపీలో విలీనమయ్యారని అసెంబ్లీ స్పీకర్ కూడా ప్రకటించారు. మైత్రీబంధం తెగిన తర్వాత బీజేపీ బీహార్ సీఎం నితీష్ కుమార్ కు రెండోసారి షాక్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ లో జేడీయూ ఎమ్మెల్యే టేకి కసో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో బీజేపీలో చేరారు.పార్టీ ఫిరాయింపులను బీజేపీ ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో 2024 ఎన్నికల్లో కమలం పార్టీని ఓడిస్తామని జేడీయూ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ చెప్పారు.

## వ్యాక్సినేషన్ సెంటర్ వద్ద మోడీ ఫోటోఏదీ?

సీఎం కేసీఆర్ ఫోటోమాత్రమే ఎలాపెడతారు

**కేంద్ర భారీపరిశ్రమలశాఖ మంత్రి మహేందర్‌నాథ్ పాండే**

మహబూబ్‌నగర్,సెప్టెంబర్3: పాలమూరులోనూ ఫోటో వ్యవహారంపై మరో కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సినేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తోంది.. మోడీ ఫోటో తప్పనిసరి.. కానీ తెలంగాణలో సీఎం కేసీఆర్ ఫోటో మాత్రమే ఉంది.. మోడీ ఫోటో పెట్టలేదు.. సుప్రీంకోర్టు సైతం మోడీ ఫోటో పెట్టుకోవాలని చెప్పింది.. కానీ కేసీఆర్ ఫోటో మాత్రమే పెట్టి మోడీ ఫోటో పెట్టకపోవడం దురదృష్టకరం అని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండే అన్నారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి పాత పాలమూరులోని ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మహేందర్ నాథ్ పాండే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉచితంగా వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తోందని వివరించారు. పాలమూరులో బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ 23.96 శాతం పూర్తయింది, రాబోయే 6 నెలల్లో 100 శాతం పూర్తి చేస్తామని వైద్యాధికారులు చెబుతున్నారని తెలిపారు. వ్యాక్సినేషన్ సెంటర్లలో మోడీ ఫోటో లేకపోవటం దురదృష్ట కరం అని ప్రస్తావిస్తూ.. కేసీఆర్ దేశ్ కి నేత కావాలని పగటి కలలు కంటున్నాడు.. అది సాధ్యం కాని పని అని కేంద్ర మంత్రి మహేందర్ నాథ్ పాండే పేర్కొన్నారు.



# ఆల్టో కారును ఢీకొన్న లారీ...

## ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

**మానకొండూర్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఏపిం 36 ఏటిప 0648 నెంబర్ గల ఆల్టో కారులో వరంగల్ నుండి వేములవాడ వెళ్తున్న ఓ కుటుంబ సభ్యులకు మానకొండూర్ మండలం జాతీయ రహదారిపై జాలగుట్ట సమీపంలో కరీంనగర్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న (ఏపి 16 టిపి 1166) నెంబర్ గల లారీ ఢీకొనగా.. కారులో ప్రయాణిస్తున్న మామిడాల సురేందర్ (42) అక్కడికక్కడే మృతి చెందాడు. ముగ్గురు గాయపడ్డారు. వారిని మానకొండూర్ పోలీసులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో తీవ్రంగా గాయపడిన మరో మహిళ మామిడాల మాధవి(40) మృతి చెందినట్లు 108 సిబ్బంది తెలిపారు. గాయపడిన మామిడాల మేఘన, అశోక్ లను ఆసుపత్రిలో చేర్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న మానకొండూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్ వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, మాచర్ల ఎల్లయ్య, టిఆర్ఎస్ మండల కార్యదర్శి, భట్టిని గోపాల్ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ బమ్మెర పోతన జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానించారు.



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తరిగొప్పుల మండల కేంద్రములోని బస్టాండ్ ఆవరణలో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన గణేష్ యూత్.

# నేడే రాయికల్ లో.... శ్రీ యశోద హాస్పిటల్స్ మెగా వైద్య శిబిరం

**రాయికల్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలో ని విశ్వయుత్ ప్రతి యేటా వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా వివిధ సామాజిక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఉచిత మెగా వైద్య శిబిరం శ్రీ యశోద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం



నిర్వహిస్తున్నామని యూత్ అధ్యక్షుడు సంగ నాగరాజు తెలిపారు. రాయికల్ పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్ర తేజ, వంశీ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన కొడిమ్యాల వాసులు

**కొడిమ్యాల సెప్టెంబర్ 03(ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో సెకండ్ గ్రేడ్ టీచర్స్ గా పని చేయుచు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఏనుగు ఆదిరెడ్డి, గుడి భూపతిరెడ్డి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ప్రాథమిక పాఠశాల సంద్రాలపల్లిలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఏనుగు ఆదిరెడ్డి, శనివారం పేటలో ప్రధానోపాధ్యాయులు నిర్వహిస్తున్న గుడి భూపతిరెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక అయ్యారు. వీరికి సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కలెక్టర్, డిఇఓ చేతుల





మీదుగా జగిత్యాలలో అందుకోనున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికైన ఆదిరెడ్డి, భూపతిరెడ్డిని, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజలు, మిత్రులు అభినందించారు.

# తెల్లోల్ల బంగ్లా పాస్టర్ 'ఏనోష్' జ్ఞాపకార్థ కూడిక

## మండలంలో సౌమ్యుడిగా పేరు

## అన్ని మతాల వారితో సత్సంబంధాలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో తెల్లోల్ల బంగళా అనగానే మొదటగా గుర్తుకు వచ్చేది భీమదేవరపల్లి మండలం ములుకనూర్ బేతెలు ప్రార్ధన మందిరం. 15 ఎళ్ళ వయస్సు నుండి చనిపోయే వరకూ క్రీస్తు సేవకు తన జీవితాన్ని అర్పించిన మహా గొప్ప వ్యక్తి.

**రెవ. ఎనోష్ జీవిత సాక్ష్యం:**

తాళ్ళపెల్లి రాజయ్య - బొందవ్వల 5 వ, సంతానముగా ఎనోష్ పాస్టర్ 1945 సం.లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామములో జన్మించాడు. 7 వ, తరగతి వరకు చదువు ముగించి, తల్లిదండ్రులతో కులీ పనిచేస్తూ విగ్రహారాధనలో జీవిస్తున్న తరుణం.

**అమెరికా మిషనరీ ఓపర్ సువార్తతో జీవితం మలుపు:**

తన 20 వ యేట మాణిక్యాపూర్ గ్రామమందు బి.ఆర్. ఓపరు మిషనరి ద్వారా సువార్త విని 1960 లో ప్రభువుని అంగీకరించి పని చేస్తూ పరిచర్యలో సహకరిస్తూ, ఎ.జయరాజు, హుస్నాబాద్, యం. కొర్నేలు, టి. ఇస్సాకుల ద్వారా ఆధ్యాత్మికంగా ప్రభు పిలుపును గ్రహించారు.

**బైబిల్ తర్ఫీదు:**

1970 -1973 వరకు బైబిల్ తర్ఫీదు, సకుటుంబ సమేతంగా వెళ్లి విజయవంతంగా ముగించారు. అనంతరం స్వగ్రాముం మాణిక్యాపూర్ చేరుకొని ప్రప్రథమంగా మల్లారం అనే గ్రామంలో 1 సం. బి.సి.ల మధ్య ప్రభు పరిచర్యను ఆరంభించారు. సిరిసిల్లలో 1 సం. యాకోబు అయ్యగారితో ఒంటరిగా పరిచర్య చేసి, 1977 లో సకుటుంబ సమేతముగా ముల్కనూర్ తెల్లోల్ల బంగ్లాగా పేరు గాంచిన (మిషన్ కాంపౌండ్ బేతేలు ప్రార్థనా మందిరము) అను నామకరణతో ముత్తారం వాస్తవ్యులు దానియేలురెడ్డి ప్రోత్సాహముతో వచ్చి పరిచర్యను ఆరంభించారు. ఈ ప్రాంతంలో ప్రప్రథమముగా ఆదివారం ఆరాధన ఉ. 10 గం.లకు ప్రారంభించారు.

**ఐదు కుటుంబాలతో చర్చి ప్రారంభం:**

మొదటగా ముత్తారంలో 5 కుటుంబాలతో చిన్న గదిలో దైవరాధన ఆరంభించారు. ఇంకా మిషనరీలు మరియు ఇండియన్ మిషన్, కరీంనగర్ ఫీల్డ్ సువార్త సహకారంతో సేవకులు చేసిన పరిచర్యను ముల్కనూర్, ముత్తారం, ధర్మారం, కొత్తపెల్లి, భీమదేవరపల్లి, కొప్పూరు, వంగర, గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, రసూల్పల్లి, మల్లారం, చంటయ్యపల్లి, కొత్తకొండ, బంగ్లాపల్లి, శాలపల్లి, బొక్కలపల్లి, ఎర్రబెల్లి తదితర గ్రామాలలో పగలు సువర్త ప్రకటిస్తూ, రాత్రిళ్లు నడివీధి సువార్త కూటములు నిర్వహించారు.

**వందలాది సంఘాలకు ఆదర్శం:**

వి. దానియేలురెడ్డి, ఆర్. దానియేలు, ఆర్. యాకోబు, మారపల్లి జాన్ కిరీటమ్మ, కటుంబం, బూరుగుపల్లి దేవదాసు కుటుంబం మరియు మత్తయి కుటుంబము వీరితో కలిసి



క్రమముగా కొన్ని వందల మందికి ప్రభు నామమున బాప్తిస్మములు ఇచ్చి సంఘములు నిర్మిస్తూ 10 మంది శిష్యులను తయారు చేసుకున్నారు.

**సామ్యేల్ జిలెట్ సంపూర్ణ మద్దతు:**

రెవ.సామ్యేల్ జిలెట్ ఈ పరిచర్యకు సంపూర్ణ ప్రార్థన సహకారాలు అందించారు. ధర్మారములో 2017 లో మందిర నిర్మాణం జరిగించి, ఇండియ మిషన్ సంస్థ ద్వారా ప్రతిష్ఠించి అప్పగించి మరియు రాంనగర్ గ్రామము నందు 6 గుంటల స్థలం ఖరీదు చేసి దేవాలయ నిర్మాణం కొరకు ప్రార్థించారు. ముల్కనూర్ మిషన్ కాంపౌండ్లో మందిర నిర్మాణం కొరకు అనేక మార్లు ప్రార్ధించి కొంత సొమ్ము పోగుచేసినారు. అనుకొని పరిస్థితిలో అనారోగ్యానికి గురై ఆగష్టు 21, 2022 ఆదివారం రాత్రి 9.00 గం.లకు ప్రభువు సేవనందు నిద్రించినారు. ఈ పరిచర్యను వీరి కుమారులు మరియు కుమార్తెలు, కోడండ్లు , మనుమలు, మనుమరాండ్లు పరోక్షంగా, ప్రత్యక్షంగా ప్రభువు పరిచర్య కొనసాగిస్తున్నారు.

**గ్రామ గ్రామానికి సైకిల్ పై తిరుగుతూ సేవ**

అమెరికా మిషనరీ మిస్టర్ అండ్ మిసెస్ సామ్యేల్ జిల్లెట్ లతో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు క్రైస్తవం పట్ల అవగాహన కల్పించారు.

**వివాద రహితుడిగా మంచిపేరు:**

వివిధ గ్రామాల ప్రజలతో అనుభందం కలిగి ఉన్న మహనీయుడు. అన్ని మతాల వారితో సత్సంబంధాలు కలిగి వివాద రహితుడిగా పేరు ఉంది. ఎప్పుడు కూడా ఇతర మతాలను తక్కువ చూడకుండా క్రైస్తవ మతం అభివృద్ధి కోసం ఆయన పాటుపడ్డారు.

# నేలకొరిగిన విద్యా కుసుమం

## నవభారత్ విద్యా సంస్థ అధినేత, లింగంపల్లి మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలి

## రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణం నవభారత్ హైస్కూల్ కరస్పాండెంట్ లింగంపల్లి మల్లారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి తుదిశ్వాస





విడిచారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డి మరణం ట్రస్మా సంఘానికి తీరని లోటని, ఎవరూ తీర్చలేనిదని అన్నారు. ఆయన తన విద్యా సంస్థను అభివృద్ధి పరుస్తూ, ఎంతో మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా దానం చేయడంతో పాటు ఇటు సామాజిక సేవా కార్యకలాపాల్లో పాల్గొంటూ ఏమి ఆశించకుండా నిస్వార్ధంగా ప్రజలకు సేవలను అందిస్తూ, పాఠశాల అభివృద్ధికి అహర్నిశలూ పాటుపడుతూ వచ్చారని అన్నారు.

**లింగంపల్లి మల్లారెడ్డి నేపథ్యం:**

2006 హుస్నాబాద్ పట్టణంలో నవభారత్ హై స్కూల్ తో వెలుగులోకి వచ్చాడు. ఉమ్మడి కరీంనగర్ ట్రస్మా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. అలాగే హుస్నాబాద్ నియోజక వర్గ ట్రస్మా అధ్యక్షుడిగా, జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ పదవుల్లో కొనసాగారు. ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు. అలాగే గత 16 సం.లుగా విద్యాభివృద్ధికి కృషి చేసి హుస్నాబాద్ పరిసర ప్రాంతాల్లో వేలాది మంది విద్యార్థులు నేడు వివిధ హెూదాల్లో పనిచేస్తున్నారు.

**మల్లన్న మరణం, ట్రస్మా సంఘానికి తీరని లోటు యాదగిరి శేఖర్ రావు**

నవభారత్ పాఠశాల వ్యవస్థాపకులు హుస్నాబాద్ మిత్రులు మల్లన్న పరమపదించినారని తెలుపుటకు చింతిస్తున్నామని. గత పదహారు సంవత్సారాలుగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మల్లన్న మరణం ట్రస్మా సంఘానికి మరియు తన కుటుంబానికి తీరని లోటని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అన్నారు. వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతిని తెలియజేసారు. అలాగే వారి పాఠశాలకు ట్రస్మా సంఘం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఇట్టి సంతాపములో పలువురు కర్సపాండెంట్ మిత్రులు కాయిత నారాయణ రెడ్డి, ఏనుగు సురేంద్రరెడ్డి రెడ్డి, మోర రణదీర్, అల్లే శైలెందేర్, నర్సింహ రెడ్డి, బుర్ర రాజేందర్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, దస్తరి ఉమా మహేశ్వర్, చెప్యాల గోపాల్ రెడ్డి మరియు ప్రైవేట్ కరస్పాండెంట్ మిత్రులు పాల్గొన్నారు.

**ప్రముఖుల నివాళులు:**

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ భౌతిక కాయాన్ని సందర్శించి, మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ట్రస్మా నాయకుల సంఘీభావం:**

ట్రస్మా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరేం సంజీవరెడ్డి, మోర అంజన్న, హుస్నాబాద్ ట్రస్మా నాయకులు మల్లారెడ్డి భౌతికకాయం (పాడే) మోసి సంఘీభావం తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## తిమ్మాపూర్ సిఐ శశిధర్ రెడ్డి

**చిగురుమామిడి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ సీఐ శశిధర్ రెడ్డి, చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం చిగురుమామిడి పోలీస్టేషన్లో గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.... మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ వినాయక విగ్రహాన్ని జియో టాగింగ్ చేయడం జరిగింది అని, గణేష్ ఉత్సవాలు సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ వారి సూచనలు పాటించి సహకరించాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి డీజే లకు అనుమతి లేదని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ శాంతిభద్రతలకు విగుతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని యువతను కోరారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై చెప్పారు. పోలీసులు అన్ని గ్రామాల్లో ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తారని మండపాలను సందర్శిస్తారని వారికి



సహకరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణేషుని సేవలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** ఎస్.ఆర్. నగర్ ఉమేశ్ చంద్ర విగ్రహం పక్కన రతన్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శనివారం ఎన్.డీ.ఎం.ఏ మాజీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన గణనాధున్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ మండప నిర్వాహకులు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు పి.నరేందర్, వంశీ కృష్ణ, కృష్ణ కుమార్, శ్రీనివాస రెడ్డి, రమేశ్, సీనియర్ సిటిజన్ బాలు నాయక్, జగన్ నాయక్, బిక్కు నాయక్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**మల్యాల సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** మల్యాల మండలానికి చెందిన 24 మందికి 7,12,000/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండల కేంద్రంలో శనివారం



చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పార్టీలకు అతీతంగా బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాంమ్మోహన్ రావు, ఎంపీపీ విమల, సింగిల్ విండో చైర్మన్లు రామ్ లింగారెడ్డి, సాగర్ రావు, మధుసూదన్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సర్పంచులు మిట్టపెల్లి సుదర్శన్, బద్దం తిరుపతి రెడ్డి, కుమారస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, రైతు బంధు అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, కొండగట్టు ఆలయ ట్రస్ట్ మెంబెర్స్ నర్సయ్య, సురేందర్, సీనియర్ నాయకులు మల్యాల గణేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో మామిడి తోటలో ఆ గ్రామానికి చెందిన పెరుమండ్ల అంజయ్య (60) అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

# భవన్స్ కళాశాలలో స్టోనేజ్ చారిత్రక వివరాలను వివరించిన రెడ్డి రత్నాకర్ రెడ్డి

**సైనిక్ పురి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** భారతీయ విద్యాభవన్ భవన్స్ వివేకానంద డిగ్రీ కళాశాల సైనిక్ పురిలో ఇన్ టాక్ హెరిటేజ్ క్లబ్ ఆద్వర్యంలో స్టోనేజ్ కి సంబందించిన చారిత్రక వివరాలను చరిత్ర పరిశోధకులు రెడ్డి



రత్నాకర్ రెడ్డి చే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాతి యుగం కాలం నాటి వస్తువులు వాటి యొక్క విలువ గురించి రెడ్డి రత్నాకర్ రెడ్డి తాను సేకరించిన రాతి యుగం నాటి శిలలను కొన్నింటిని ప్రదర్శించి వాటికి సంబంధించిన వివరాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చరిత్రకు సంబంధించిన విషయాలను తెలుసుకొని అపురూపమైన వివరాలు అందించిన రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి బి. నేరేమతి, హెరిటేజ్ క్లబ్ కోఆర్డినేటర్ కె. మీనా రాణి, ఎన్.సి.సి. కో ఆర్డినేటర్ వేణు మాధవ్, ఎన్.సి.సి. కోఆర్డినేటర్ శ్రీనివాస్, కళాశాల ఉపాధ్యాయులు పాలుపంచుకున్నారు.

# వైఎస్ఆర్ ఆశయ సాధనతో ముందుకెళ్లాలి

## మండల అధ్యక్షులు ఉసకోయిల ప్రకాష్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ అంబేడ్కర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు ఉసకోయిల ప్రకాష్ అధ్వర్యంలో శుక్ర వారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నాల మురళి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వొల్లాల రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా, చిట్కారి రామచందర్, గనవేన కొమురయ్య, మాట్ల మొగిలి, షేక్ వలి, యాకూబ్, దర్మరెడ్డి, శకరయ్య, ప్రబాకర్, సంపత్, రాజిరెడ్డి, నాగరాజు, నేతుల మోహన్, రాజు, సదానందం, సుమన్, సమ్మయ్య, వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు నరేందర్, వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు యాదవ్ మరియు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్

**కొడిమ్యాల సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** చొప్పదండి నియోజకవర్గము లోని కొడిమ్యాల మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు 7,90,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ బూరుగుపల్లి లో అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పుణుగోటి కృష్ణరావు, కొడిమ్యాల మండల తెరాస పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్, యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ బండపెల్లి అంజన్ కుమార్, మండల తెరాస నాయకులు నరెడ్ల గౌతమ్ రెడ్డి, గంగుల మల్లేశం, చెల్ల లక్ష్మణ్, దీకొండ చంద్రశేఖర్, రంజిత్ రావు,అక్బర్,మల్యాల నరేష్,గుంటి తిరుపతి,అంజయ్య మాల్యాల లింగయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్య అవసరాల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగే నిరసన భారీ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రామగుండం నుంచి ఢిల్లీకి బయలుదేరుతున్న కరీంనగర్ నియోజకవర్గం టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మిత్రబృందం



జగిత్యాల పట్టణములోని భవానీ నగర్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, విద్యార్థుల డైనింగ్ హాల్ ను మరియు భోజన వసతి సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం అధ్యాపకులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వెంట మైనార్టీ పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిధ్, పాఠశాల అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

## వినాయక మండపాల వద్ద కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు

**చిగురుమామిడి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాల వినాయకుల మంటపాల వద్ద నాలుగవ రోజు శనివారం మహిళలు ప్రత్యేక పూజలతో పాటు కుంకుమ పూజలు అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందుర్తిలో యువసేన



యూత్ ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పలు రకాల నైవేద్యాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గల్లీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ పూజలు మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు శుక్రవారం రాత్రి ప్రతి గ్రామంలో కుంకుమ పూజలు ప్రతి మండపం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. మండలంలో 17 గ్రామాలకు గాను 160 విగ్రహాలను మండలంలో పెట్టినట్లుగా ఎస్సై దాస సుధాకర్ తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతిరోజు గ్రామాల వారిగా పోలీసులు పెట్రోలింగ్ చేస్తూ వినాయక మండపాల వద్ద నిర్వాహకులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నారు.

## మెట్‌పల్లిలో ఘనంగా వినాయక నవరాత్రి పూజలు

**మెట్ పల్లి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా శనివారం వాసవి దేవాలయంలో వెండి వినాయక విగ్రహానికి ఆజ్యాభిషేకం, అష్టోత్తర శతసువర్ణ పుష్పార్చన, అనంతరం కోట బుచ్చిగంగాధర్ కూతురు అల్లుడు నల్ల అఖిల్, గంగా సువింద లు వెండి విగ్రహానికి బంగారు కంకణాన్ని సమర్పించారు. మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ,రాత్రి సామూహిక



మంగళహారతి, మంత్రపుష్పం, ఉంజల సేవ, తీర్థప్రసాధన కార్యక్రమాన్ని పురోహితులు మారుతి శర్మ పూజ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కోట సుమన్, కార్యదర్శి ముక్క పవన్, కోశాధికారి ర్యాగెల శ్రీను, వాసవి దేవాలయ అధ్యక్షులు వెలగందుల తిరుపతి, వాసవి గార్డెన్స్ అధ్యక్షులు బాశెట్టి హరీష్, యంసాని రాజేందర్, బండారి మారుతి, ఎలగందుల అజయ్, చిలమంతుల శివ, పడిగెల శ్రీనివాస్, పిప్పరి నవీన్, అమర్నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ రీతిలో భాగవత సప్తాహాలు ప్రారంభం

రాష్ట్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణానికి ప్రత్యేకత ఉంది. గంభీర గౌతమీ (గోదావరి) నది తీరంలో వెలసిన తీర్థంగా, పలు దేవాలయాల సమాహారంతో క్షేత్రంగా, తన ఆస్థాన కవిగా, ఆస్థానానికి వన్నె తెచ్చిన కన్నడ ఆదికవిగా భావింప బడే, విక్రమార్జున చరిత్ర కావ్య కర్త పంప మహా కవి, ఆ కావ్యాన్ని తనకు అంకితం ఇచ్చిన సందర్భంగా, వేముల వాడ రాజధానిగా పాలించిన చాళుక్య రాజు రెండవ అరి కేసరి ద్వారా దానమీయ బడిన బ్రాహ్మణ అగ్రహారంగా నేపథ్యం కలిగిన నేల ఇది. దేశంలోనే అరుదైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రైమూర్త్య నిలయంగా విరాజిల్లుతోంది. అంతే కాదు... ఆర్ష విజ్ఞాన సంపత్తికి, సనాతన సంప్రదాయ ఆచరణలకు అనాదిగా పట్టుకొమ్మగా నిలిచి, ధర్మ ప్రచార కేంద్రంగా, సభ్యతా సంస్కృతులకు ఆలవాలంగా ఉన్న ధర్మపురి తన ప్రాచీన వారసత్వ ఆచార వ్యవహారాలను కొనసాగిస్తూనే ఉంది. అలా ఏటా భాద్రపద శుద్ధ సప్తమి నుండి పౌర్ణమి వరకు లబ్ధ ప్రతిష్ఠులు పౌరాణికులచే భాగవత పురాణ ప్రవచనాలు జరుగు తుండడం క్షేత్ర వాసుల పురాకృత సుకృత ఫలితమే మరి. ఈ ఏడు శివాలయంలో, బ్రాహ్మణ సంఘ భవనంలో వేరువేరుగా





ప్రవచనాల ప్రారంభం కావడం, రెండు చోట్ల పౌరాణికులు ఇరువురూ ఒకే గురువు బ్రహ్మశ్రీ నులు మల్లాది చంద్ర శేఖర శాస్త్రి వద్దే ఒకే సమయంలో సహాధ్యాయులుగా కలిసి అభ్యసించిన అరుదైన నేపథ్యం కలిగిన ప్రఖ్యాతులు బాచంపెల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, గర్రిపెల్లి మహేశ్ శర్మ కావడం ఈ ఏటి విశేషం.

**వేదమనే కల్పవృక్షం నుండి పండిన మహాఫలం భాగవతం:**

భాగవతమనే మహాఫలం, వేదమనే కల్పవృక్షం నుండి భాగా పండిన ఫలమని పురాణ ప్రవర, పురాణ వాచస్పతి, మల్లాది చంద్రశేఖర శాస్త్రి ప్రియ శిష్యులు, శ్రీశృంగేరీ పీఠ ఆస్థాన పౌరాణికులు, రాష్ట్ర ప్రభుత్వ సన్మానితులు, లబ్ధప్రతి ష్ఠులైన పౌరాణికులు బాచంపెల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఉద్ఘాటించారు. ధర్మపురి క్షేత్రంలో , బ్రాహ్మణ సంఘంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ కార్యక్రమ తొలి రోజు శనివారం శాస్త్రి పురాణ ప్రవచనం గావిస్తూ, శ్రీమహావిష్ణువు దివ్య క్షేత్రమైన నైమిషారణ్యంలో శౌనకాది మహారుషులు, సూత పౌరాణికులను ఉద్దేశించి, ఈ కలియుగంలో సోమరి పోతులు, అల్పా యుష్కులు, రకరకాల వ్యాధిగ్రస్తుల పీడితులు ఉంటుండగా, వారు సత్కార్యాలు చేయడానికి, శాంతిని ప్రసాదించే మార్గం తెలపాలని ప్రధానంగా వాసుదేవుని కథలను వివరించమని కోరిన నేపథ్యాన్ని వివరించారు. పరబ్రహ్మకు ప్రతిరూపమైనది భాగవతమని, వ్యాస విరచితాన్ని ఆయన కుమారుడు శుక యోగీంద్రుడు గంగానది మధ్యలో మునిగణ సహి తుడై, విరక్తుడై ప్రాయోపవిష్టుడై ఉన్న పరీక్షిన్మహరా జుకు వినిపించిన క్రమాన్ని తెలిపారు. వేదాలు, యాగాలు, యోగాలు, క్రియలు, జ్ఞానాలు, తపస్సులు, ధర్మాలు అన్నీ వాసుదేవుని స్వరూపాలేనని, పరమాత్మ దేవ మానవ పశుపక్ష్యాదులలో లీలావతారుడై జన్మించి, లోక రక్షణ చేస్తుంటాడని, అన్ని అవతారాలకు మూలవిరాట్టయిన ఆదినారాయణుని దేదీప్యమాన దివ్యరూపమని వివరించారు. ప్రతి యుగంలో రాకాసులు చేష్టలతో లోకాలు చీకాకుల పాలయ్యే సమయాలలో మహావిష్ణువు తగిన అవతారాలు దాల్చి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ గావించిన నేపథ్యాలను శాస్త్రి సోదాహరణంగా వివరించారు. అంతకు ముందు, శాస్త్రి గృహం నుండి ప్రవచన వేదిక వరకు ఊరేగింపు జరిపి, శాస్త్రిని ప్రవచనాలకు సాదరంగా ఆహ్వానించి, సన్మానించారు.

**భాగవత పురాణ శ్రవణం ద్వారా ముక్తి లభ్యం:**

భాగవత పురాణ శ్రవణం ద్వారా కలియుగంలో ముక్తి లభించగలదని, భక్తిశ్రద్ధ లతో భారత ప్రాచీన ఆర్ష విజ్ఞానానికి మూలాధారాలైన పురాణాలను శ్రవణం చేయాలని సుప్రసిద్ధ పౌరా ణికులు, సంస్కృతాంధ్ర పండితులు, పురాణ వాచస్పతి గర్రిపెల్లి మహేశ్వర శర్మ ఉద్ఘాటించారు. క్షేత్రంలో శ్రీరామలింగేశ్వరాలయంలో శ్రీశారదా మహిళా మండలి, దేవస్థానం సౌజన్యంతో ఆయన సప్తాహ కార్య క్రమాన్ని ప్రారంభించారు. సనకసనందాదులు నారదునికి తెలిపిన విధానాన్ని, నారద పూర్వజన్మ వృత్తాంతాన్ని, పాండవుల మహా ప్రస్తానాన్ని, పరీక్షిత్తు పూర్వజన్మ నేపథ్యాన్ని సోదాహరణంగా పౌరాణికులు మహేశ్వర శర్మ శ్రవణానందంగా చేసిన ప్రవచనాన్ని క్షేత్ర వాసులు విని తరించారు. అధికసంఖ్యలో మహిళలు హాజరైనారు. అంతకు ముందు దేవస్థానం పక్షాన ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ చైర్మన్ రామయ్య, సభ్యులు, అర్చకులు, సిబ్బంది, పౌరాణికుల వసతి గృహాలకు వెళ్ళి, ఆహ్వానించి, మంగళవాద్యాలతో, మేళతాళాలతో ఊరేగించి, స్వాగతించి, సుఖాసీనుల గావించి సన్మానించారు.

### వీఆర్ఏల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండ

## తక్షణమే పే స్కేల్ అమలు చేయాలి..

- అర్హత కలిగిన వీఆర్ఏ లందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలి
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుంది
- కేసీఆర్ వీఆర్ఏ లకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి: దాసరి ప్రవీణ్ కుమార్ నేత

**చిగురుమామిడి సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం వస్తే మన బ్రతుకులు బాగుపడతాయని మోసపూరిత మాటలతో, మాయ మాటలతో రెండు సార్లు అధికారాన్ని చేపట్టిన తెరాస ప్రభుత్వము ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగస్థులను విస్మరించి, స్వయంగా కెసిఆర్ ప్రకటించిన వీఆర్ఏ లకు సంబందించిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికల ముందు వాగ్దానాలతో మురిపించి ఎన్నికలు అయిపోయాక వాటి ఊసే ఎత్తకుండా వీఆర్ఏ ఉద్యోగస్థులను తెరాస ప్రభుత్వము ఇబ్బందులకు గురిచేస్తుందని డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత విమర్శించారు వీఆర్ఏ లు న్యాయమైన డిమాండ్స్ లను 09-09-2020 అస్సెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వీఆర్ఏ పే స్కేల్ జీవో ను వెంటనే అమలుపర్చాలని, అర్హులైన వీఆర్ఏ లకు పదోన్నతులు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని దాసరి



ప్రవీణ్ కుమార్ నేత డిమాండ్ చేశారు. వీఆర్ఏ లు ఎవరూ అధైర్యపడవద్దని, మీ డిమాండ్స్ నెరవేర్చే వరకు మీ వెన్నంటే ఉంటూ మీరు చేసే పోరాటానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఇస్తామని దాసరి ప్రవీణ్ కుమార్ నేత భరోసానిచ్చారు.

## నోటి క్యాన్సర్ వ్యాధితో మంచానికే పరిమితం

### చేతిలో చిల్లిగవ్వ లేదు - దాతలు ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

**రాయికల్ సెప్టెంబర్ 03(ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన ముక్కెర మరియ,నర్సయ్య లది పేద



కుటుంబం. కాగా వారికి కొడుకు,కూతురు కలరు. ఒకే ఒక్క కుమారుడు కావడంతో చిన్నప్పటినుండి కుమారుడు రమేష్ ను గారాబంగా పెంచి పెద్ద చేశారు. కాగ వాణిశ్రీ అనే అమ్మాయితో రమేష్ కు వివాహం చేయించారు. రమేష్ కుటుంబ పోషణ నిమిత్తం అప్పులు చేసి గల్ఫ్ వెళ్లి నప్పటికీ,అక్కడ కంపెనీలో సరిగా పనిలేక స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఇదే నేపథ్యంలో విధి వక్రించి గత ఆరు నెలల క్రితం నోటి క్యాన్సర్ వ్యాధి రూపం లో రమేష్ ను కాటేసింది. దీంతో ఏడాది నుండి రమేష్ నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు.వ్యాధి నిర్ధారణ అయినప్పటి నుండి నెలకు దాదాపు 6 వేల వ్యయం చేస్తూ మందులు వాడుతున్నప్పటికీ, వ్యాధి నయం కావడం లేదని రమేష్ కన్నీటి పర్యంతం అవుతున్నాడు. నా చేతిలో చిల్లిగవ్వ లేదు. తమ కుటుంబం పేద కుటుంబమని,తమకు ఆస్తిపాస్తులు ఏమీ లేవని నెలకు 6000 చొప్పున, మందులకే ఖర్చు చేస్తున్నప్పటికీ వ్యాధి నయం కావడంలేదని, వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారని, ఆపరేషన్ చేయడానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రమేష్ భార్య వాణిశ్రీ ఆవేదన వ్యక్తం చేస్తుంది.ఇంటికి పెద్దదిక్కుగా ఉంటాడని భావించిన తన కొడుకు, నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ,మంచానికి పరిమితం కావడంతో రమేష్ తల్లిదండ్రులు,భార్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహృదయం గల దాతలు ముందుకు వచ్చి తన భర్త యొక్క ఆపరేషన్ కు డబ్బులు అందజేయాలని వేడుకుంటున్నది. Account Number sbi.62412633843, Phone pay Number. 9390250003, కానీ నేరుగా కానీ దాతలు డబ్బులు అందజేసి, తమ కుటుంబం ను ఆదుకోవాలని వేడుకుంటుంది.

## బీసీ విద్యార్థుల విదేశీ విద్య ఉపకార వేతనానికి దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల సెప్టెంబర్ 3(ప్రజా మంటలు):** జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాజుల నాగరాజు శనివారం పత్రిక ప్రకటనలో తెలియజేస్తూ వెనుకబడిన తరగతుల (బీసీ) విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం అందిస్తున్న జ్యోతీబాపూలే విదేశీ లివిద్య నిధి కింద ఉపకార వేతనానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సెప్టెంబరు 30 వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉండి డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు సాధించిన



విద్యార్థులు , ఒక కుటుంబంలో ఒక్కరికీ మాత్రమే ఈ పథకానికి అర్హులని , ఈ పథకం కింద ఒక్కో విద్యార్థికీ 20 లక్షల వరకు లబ్ధి చేకూరుతుంది. టో ఫల్ /జి ఆర్ ఈ /ఈ మ్యాట్ల లో వచ్చిన స్కోరు నిబట్టి 20% వెయిటేజీ, టోఫల్ /ఐల్ట్స్ ఐ ఈ ఎల్ టీ సి /పి టీ ఈ లలో వచ్చిన స్కోరు నిబట్టి 20% వెయిటేజి ఉంటుందని తెలిపారు. మరియు ఈ పథకం ఎంపికయిన విద్యార్థులు అమెరిక,బ్రిటన్,ఆస్ట్రేలియా, కెనడ, సింఘపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్,ఫ్రాన్స్ మరియు దక్షిణ కొరియ దేశాలలో చదువుకోవచ్చనీ గాజుల నాగరాజు తెలియజెశారు.



## కల్వకుంట్ల సుజిత్ రావు క్రికెట్ లీగ్

**మల్లాపూర్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** కల్వకుంట సుజిత్ రావు క్రికెట్ లీగ్లో నిన్న జరిగిన హోరా హోరి మ్యాచ్ లో కోరుట్ల (ఎల్‌సిసి) విజేతగా నిలవడం జరిగింది. మెట్ పల్లి (ఎంసిఏ ) రన్నర్ గా నిల్వడం జరిగింది. ఉత్కంఠంగా జరిగిన పోరులో మెటపల్లి ఎంసీఏ పై కోరుట్ల ఎల్ సి సి జట్టు సూపర్ ఓవర్ లో 8 పరుగుల తేడాలో విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి కోరుట్ల ఫీల్డింగ్ ఎంచుకున్నది. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న మెట్ పల్లి జట్టు బ్యాటర్లు దీపక్, అమ్ము బ్యాటింగ్ లో రానించటంతో మెట్ పల్లి జట్టు ప133 పరుగులు బారి స్కోర్ నమోదు చేశారు. తర్వాత బ్యాటింగ్ దిగిన కోరుట్ల జట్టు లో రవికిరణ్, బాలరాజ్, ధాటిగా ఆడటం తో మ్యాచ్ బల్ బల్ కి ఉత్కంఠ నెలకొంది. సెకండ్ బ్యాటింగ్ లో బాలరాజ్ 37 పరుగులు ,రవి కిరణ్ 38 పరుగులు రాణించారు. చివరికి సిక్స్ కొడితే విన్ ఫోర్ కొడితే డ్రా అనగా కెప్టెన్ కృష్ణ ఫోర్ కొట్టడం తో మ్యాచ్ డ్రా ముగిసింది. దింతో మ్యాచ్ సూపర్ ఓవర్ కు దారిసింది. సూపర్ ఓవర్ లో మొదట బ్యాటింగ్ చేసిన కోరుట్ల జట్టు 10 పరుగు లు సాధించింది. 11 పరుగుల లక్ష్యం లో బ్యాటింగ్ దిగిన మెట్ పల్లి అఫ్సర్ కట్టు దిట్టమైన బౌలింగ్ తో ఓవర్ లో కేవలం 3 పరుగు లు మాత్రమే సాధించారు దీంతో కోరుట్ల విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మాన్ ఆఫ్ ద మ్యాచ్ గా రవికిరణ్. మాన్ ఆఫ్ ద సిరీస్ గా బలరాజ్ గా నిలిచారు.

## గన్నేరువరంలో అభిమాన నాయకుడికి అపూర్వ స్వాగతం

### పింఛన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. రసమయి

**మానకొండూర్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** అర్హులందరికీ ఆసరా పింఛన్లు అందిస్తామని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు



మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఉదయం నూతన పింఛన్ల మంజూరు పత్రాలను ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా తమ అభిమాన నాయకుడు రసమయి గారికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, భారీ బైక్ ర్యాలీతో పాటు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన లబ్దిదారులకు ఎమ్మెల్యే రసమయి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సంధర్భంగా ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ... పేదలు ఆత్మ గౌరవంతో బతుకాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు. పేదింటి మహిళలు ఆర్థిక పురోగతి సాధించడానికి బ్యాంకు లింకేజీ రుణాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. 57 సంవత్సరాలు నిండిన పేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్లు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌దే దక్కిందన్నారు. పింఛన్ల మంజూరు నిరంతర పక్రియ అని, ఇంకా ఉన్న అర్హులకు కూడా త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని రసమయి వివరించారు. ఈ సంధర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### సనత్ నగర్‌పై

## మంత్రి తలసాని నిర్లక్ష్యం

### మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి విమర్శ

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 03 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గంలో ప్రజల కనీస సమస్యలు పరిష్కరించడంలో స్థానిక మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి విమర్శించారు. ఆయన శనివారం బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ మేకలమండి ప్రధాన రహదారిని పరిశీలించారు. రూ 1.6



కోట్ల తో వేసిన కొత్త సీసీ రోడ్డుపై గత రెండు నెలలుగా వర్షపు నీటి పైప్ లైన్ మ్యాన్ హోల్ నిండి, మురుగు నీరు రోడ్డుపై నిరంతరాయంగా ప్రవహిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. ఈ విషయమై జలమండలికి ఫోన్ లో ఫిర్యాదు చేస్తే అది మాది కాదని, జీహెచ్ఎమ్సీ వారిదని అంటున్నారని, ఇక జీహెచ్ఎమ్సీ కి ఫోన్ చేస్తే జలమండలి వాళ్ళకు చెప్పండని చెబుతున్నారని స్థానికులు వాపోతున్నారు. నియోజకవర్గంలో ఇలాంటి కనీస సమస్యలను పట్టించుకోని మంత్రి తలసాని, కల్వకుంట్ల కుటుంబ భజన చేసుకుంటూ, తన అక్రమ సంపాదనను పెంచుకుంటు పోతున్నారని ఆరోపించారు. స్థానిక టీఆర్ఎస్ నాయకులు ఈ సమస్యపై అధికారులకు మొర పెట్టుకున్నా, పట్టించుకోవడం లేదని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి తలసానిని ఇంటికి పంపించడం ఖాయమన్నారు. కార్యక్రమములో స్థానిక డివిజన్ అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, అంబాలా ఈశ్వర్ బాబు, నాయకులు యం. రఘునాథ్ గౌడ్, పుట్టి సత్యనారాయణ, పార్శి మహేష్ , కె. నరేష్, చంద్రపాల్ రెడ్డి, బొజ్జ నర్సింగ్ రావు, వి. సందీప్ ఆనంద్, పార్శి పరమేశ్, యం. జగదీష్, వెంకట్ రాజు, సోమ్నాథ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మళయాళ రీమేక్‌లో
# జొన్నలగడ్డ సిద్ధూ

డీజే టిల్లు సినిమాతో బ్లాక్ బాస్టర్ హిట్టు కొట్టాడు యువ హీరో సిద్దు జొన్నలగడ్డ విమల్ కృష్ణ డైరెక్షన్‌లో వచ్చిన ఈ మూవీకి సీక్వెల్ కూడా రానుందని ప్రచారం సాగింది. డీజేటిల్లు 2 కూడా రానుండగా..ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో కొనసాగుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. కాగా సిద్ధు జొన్నలగడ్డకు సంబంధిం చిన మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట్లో



చక్కర్లు కొడుతోంది. మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ లీడ్ రోల్‌లో నటించిన హిట్ సినిమా థళ్లుమాలను తెలుగులో రీమేక్ చేయనుండగా..సిద్దు లీడ్ రోల్ చేయబో తున్నాడట. ఈ వార్త నెట్టింట్లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. యువ దర్శకుడు ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నట్టు తెలుస్తోండగా..ప్రొడక్షన్ హౌస్, నటీనటులు ఇంతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. డీజే టిల్లు 2ను సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై మల్లిక్ రామ్ డైరెక్ట్ చేయబోతున్నాడని వార్తలు రాగా..దీనిపై అధికారిక ప్రకటన వస్తే క్లారిటీ రానుంది.

# ధమాకా గ్లింప్స్ వీడియో విడుదల

రవితేజ నటిస్తున్న ధమాకా త్రినాథరావు నక్కిన డైరెక్ట్ చేస్తున్నాడు. వినాయక చవితి సందర్భంగా రొమాంటిక్ గ్లింప్స్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. రవితేజ ఓ వెడ్డింగ్ ఈవెంట్‌లో శ్రీలీలకు రొమాంటిక్‌గా సైగలు చేస్తున్నాడు. మొదట హీరో సైగ చేస్తుంటే నో చెప్పిన హీరోయిన్ శ్రీలీల ఆ తర్వాత ఓకే చెప్పేయడం గ్లింప్స్ వీడియోలో చూడొచ్చు. ఇపుడీ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. యాక్షన్ థ్రిల్లర్ జోనర్ తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పెళ్లి సందఆ ఫేం శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ధమాకా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్టర్. ఈ చిత్రానికి ఫైట్ మాస్టర్స్ రామ్–లక్ష్మణ్ .ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం చిత్రీకరణ చివరి దశలో ఉంది. రవితేజ మరోవైపు టైగర్ నాగేశ్వర్‌రావు, రావణాసుర సినిమాలు కూడా చేస్తున్నాడు.



# పెద్దల ఫ్యామిలీలపై రాళ్లు వేయడం తగదు

ఇటీవలి కాలంలో మెగా, అల్లు రెండు కుటుంబాల వారు ఈ మధ్య పెద్దగా కలుసుకోవడం లేదనే టాక్ బలపడుతూ వచ్చింది. చిరంజీవి బర్త్ డే నుంచి ఈ ప్రచారం మరింత వేగాన్ని పుంజుకుంది. మెగా సంబరాలలో అల్లు వారి సందడి కనిపించలేదనే గుసగుసలు వినిపించాయి. సోషల్ మీడియాలో ఇదే టాపిక్ పై చర్చలు నడిచాయి. ఈ నేపథ్యంలోనే అల్లు అరవింద్ స్పందించారు. 'మెగా ఫ్యామిలీతో అల్లు ఫ్యామిలీకి చెడిందని ఎవరికి తోచినట్టుగా వాళ్లు రాస్తున్నారు. కానీ నేను వందశాతం చెప్పగలను .. ఇందులో ఎంతమాత్రం నిజం లేదు. మా రెండు ఫ్యామిలీల మధ్య ఇంతవరకూ ఉంటూ వచ్చిన అనుబంధమే ఇప్పుడూ ఉంది. .. ఇకపై ఉంటుంది కూడా. రెండు ఫ్యామిలీస్ కి చెందిన పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉంటున్నారు. ఎవరి ప్రత్యేకతను వారు చాటుకుని నిలదొక్కుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అందువలన తరచూ కలుసుకోలేకపోవచ్చు.

ఏదైనా సందర్భం వచ్చినప్పుడు మాత్రం మా ఇంటికి వారు ... వాళ్లింటికి మేము వెళ్లి వస్తూనే ఉంటాము. మా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనేది కేవలం పుకారు మాత్రమే. ఇది



కొంతమంది కావాలని చేస్తున్న ప్రచారం మాత్రమే. పెద్ద ఫ్యామిలీలపై రాళ్లు వేయడానికి కొంతమంది ఎప్పుడూ రెడీగానే ఉంటారు. పనిగట్టుకుని ప్రచారం చేసే అలాంటివారికి ఇంతకంటే వివరంగా చెప్పవలసిన అవసరం లేదేమో అంటూ తనదైన రీతిలో సమాధానమిచ్చారు.

# కృతి సనన్‌కు అదృష్టం వరించేనా

### ఆదిపురుష్ విజయం సాధిస్తేనే సౌత్‌లో ఛాన్స్

కృతి సనన్ సీతగా నటించిన ఆదిపురుష్ సినిమాతోనైనా సౌత్‌లో సత్తా చాటుందని నెటిజన్స్ టాక్. కృతి సనన్ తెలుగులో నటించిన మొదటి సినిమా 1 నేనొక్కడినే. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య వచ్చి ఫ్లాప్ సినిమాల లిస్ట్‌లో చేరింది. అయితే, పర్ఫార్మెన్స్, డాన్స్ పరంగా కృతి తెలుగు ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. దాంతో రెండవ సినిమా అక్కినేని నాగ చైతన్య సరసన నటించే అవకాశం అందుకుంది. ఆ సినిమానే దోచేయ్. సుధీర్ వర్మ రచన, దర్శకత్వం వహించిన ఈ మూవీ అట్టర్ ఫ్లాప్‌గా మిగిలింది. ఇలా కృతి సనన్ హీరోయిన్‌గా నటించిన రెండు సినిమాలు వరుసగా ఫ్లాపవడంతో మళ్ళీ ఇక్కడ అవకాశాలు దక్కలేదు. అసలే మన వాళ్ళకి సెంటిమెంట్స్ ఎక్కువ. హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రారంభంలోనే ఫ్లాప్స్ పడితే తీసి పక్కన పెట్టేస్తారు. కృతి సనన్ విషయంలోనూ అదే జరిగింది. ఇక మళ్ళీ ఇంతకాలానికి ఏకంగా గ్లోబల్ స్టార్ ప్రభాస్ సరసన నటించే ఛాన్స్ దక్కించుకుంది. ఈ ఛాన్స్ రావడానికి మేకర్స్ పాన్ ఇండియా లెవల్‌లో అలాగే, బాలీవుడ్‌లో ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకొనే కృతి సనన్‌ని ఆదిపురుష్ సినిమాలో సీత పాత్రకు ఎంచుకున్నారు. కథ, కథనం ఆసక్తికరంగా ఉంటే బాలీవుడ్ ప్రేక్షకులను



మెప్పిస్తుందనడంలో సందేహం లేదు. అయితే, గత రెండు సినిమాల ఫలితంగా సౌత్‌లో.. మరీ ముఖ్యంగా తెలుగులో ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూడాలి. కాగా, ఈ మూవీని ఓం రౌత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్నారు. ప్రభాస్ రాముడిగా నటిస్తున్న ఇందులో రావణ పాత్రలో సైఫ్ అలీఖాన్, లక్ష్మణ పాత్రలో సన్నీ సింగ్ కనిపించ బోతున్నారు.



## లాల్‌సింగ్ చద్దాతో
# 50 కోట్లు వాపస్

### అమీర్‌ఖాన్‌కు చేదు అనుభవాన్ని మిగిల్చిన చిత్రం

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ హీరోగా నటించిన 'లాల్‌సింగ్ చడ్డా' చిత్రం బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా పడింది. ఆగస్ట్ 11న విడుదలైన ఈ చిత్రానికి తొలి రోజు నుంచి నెగెటివ్ టాక్ వచ్చింది.

దీంతో రెండో రోజు నుంచే థియేటర్స్ అన్ని ఖాళీ అయిపోయాయి. దాదాపు రూ.180 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం.. ఇప్పటి వరకు రూ.70 కోట్ల కలెక్షన్స్ మాత్రమే రాబట్టి ఆమిర్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రం మిగిల్చిన నష్టాన్ని పూడ్చడానికి తాజాగా ఆమిర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం తాను తీసుకున్న రూ.50 కోట్ల రెమ్యునరేషన్‌ని తిరిగి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాడట. తోటి నిర్మాతలకు ఇబ్బంది కలిగించొద్దనే ఆమిర్ ఈ నిర్ణయం తీసుకున్నాడట. ఈ నిర్ణయంతో ఆమిర్‌కు మొత్తంగా రూ.100 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కరీనా కపూర్, అక్కినేని నాగ చైతన్య కీలక పాత్రలు పోషించారు. వైయకామ్ స్టూడియోస్, పారామౌంట్ పిక్చర్స్, ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ పతాకంపై ఆమిర్ ఖాన్, కిరణ్ రావు, జ్యోతి దేశ్ పాండే, అజిత్ అంధారే లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు త్వరలోనే ఎస్ఎస్ఎంబీ 28 సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ నెల రెండో వారంలో చిత్రీకరణ మొదలు కానున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో హీరో తరుణ్ కీ రోల్‌లో కనిపించబోతున్నాడంటూ వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ వార్తలపై తరుణ్ స్పందించాడు. మహేశ్ బాబు సినిమాలో పాత్ర కోసం తనను ఎవరూ సంప్రదించలేదని చెప్పి పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టేశాడు. అంతేకాదు తాను ఏదైనా సినిమాకు సంతకం చేస్తే అభిమానులు, ఫాలోవర్లతో షేర్ చేసుకుంటానని క్లారిటీ ఇచ్చాడు. చాలా కాలంగా సిల్వర్ స్క్రీన్‌కు దూరంగా ఉంటున్న తరుణ్ మరి నెక్ట్స్ ఎలాంటి సినిమాతో ట్రాక్‌పైకి వస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై నిర్మాత చినబాబు (ఎస్.రాధాకృష్ణ) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుంది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. మరిన్ని వివరాలపై టీం నుంచి త్వరలోనే క్లారిటీ రానుంది.

# మహేశ్ బాబు సినిమాలో చేయడం లేదన్న తరుణ్



# వార్తల్లో ఉండడం సన్నీ లియోన్‌కు బాగా తెలుసు

ఎప్పటికపుడు ట్రెండీ లుక్‌లో కనిపిస్తూ..కుర్రకారు గుండెల్ని పిండేయడం సన్నీలియోన్‌కు కొత్తేమీ కాదు. నెట్టింట ఎప్పుడూ ఏదో ఒక స్టిల్‌తో దర్శనమిస్తూ నెటిజన్లు, ఫాలోవర్లు, మూవీ లవర్స్‌కు కంటిమీదు కునుకులేకుండా చేస్తుంటుంది సన్నీ. బికినీ షూట్‌లో ఉన్నా..ట్రెండీ కాస్ట్యూమ్ అయినా, సంప్రదాయక వస్త్రధారణలోనైనా అదిరిపోయే అందంతో అందరినీ కట్టిపడేస్తుంటుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లూ డ్రెస్‌లో ధగ ధగ మెరిసిపోతుంది. తాజా లుక్‌లో అందానికే అందానివే అంటూ సాగే మురారి పాటను గుర్తు చేస్తుంది. డార్క్ బ్లూ కలర్ బాడీ హగ్గింగ్ కాస్ట్యూమ్స్ , మెస్మరైజింగ్ స్కిల్ టోన్‌తో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఇపుడీ ఫొటోలు నెట్టింట సెగలు రేపుతున్నాయి. సన్నీలియోన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. తెలుగులో ఈ బ్యూటీ మంచు విష్ణు హీరోగా నటిస్తున్న జిన్నా చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మరోవైపు సన్నీలియోన్ మలయాళంలో డెబ్యూ చిత్రం రంగీలా చేస్తోంది. దీంతోపాటు తమిళంలో వీరమాదేవి, షేరో, ఓ మై ఘోస్ట్, హిందీలో కోకా కోలా, హెలెన్, ది బాటిల్ ఆఫ్ బీమా కోరేగావ్, కన్నడలో చాంపియన్ సినిమాల్లో నటిస్తోంది.





# "తమ్ముడు"తో హరిహర వీరమల్లు టీజర్?

పవన్ కళ్యాణ్ రేపు పుట్టినరోజు జరుపుకోనుండగా, తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలను ప్లాన్ చేస్తున్నారు. పవన్ ఐకానిక్ హిట్, తమ్ముడు హైదరాబాద్ లోని కొన్ని స్క్రీన్‌లలో ఆడుతుండగా, అంతటా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈరోజు సాయంత్రం 4 గంటలకు ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో ఈ చిత్రం ప్రసారం కానుంది. మరియు ఇప్పుడు ఈ చిత్రానికి హరి హర వీర మల్లు టీజర్ జతచేయబడుతుందని వార్తలు వచ్చాయి. టీజర్ రేపు విడుదల కావాల్సి ఉంది, కానీ అభిమానులు చాలా ఉత్సాహంగా ఉండటంతో, టీజర్‌ను విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## ఎనిమిది నెలల తరువాత
# శర్వా డ్యూటీ ఎక్కేస్తున్నాడు!

టాలీవుడ్ లో వున్న టైర్ టూ హీరోల్లో శర్వానంద్ ఒకరు. విభిన్నమైన సినిమాలతో హీరోగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న శర్వా గత కొంత కాలంగా వరుస ఫ్లాపులతో సతమతమవుతున్నాడు. మారుతి దర్శకత్వంలో వచ్చిన 'మహాను భావుడు' తరువాత శర్వా ఆ స్థాయి హిట్ ని సొంతం చేసుకుని చాలా కాలమే అవుతోంది. సిద్ధార్ధ్ తో కలిసి నటించిన 'మహా సముద్రం' రష్మికతో కలిసి చేసిన 'ఆడవాళ్లు మీకు జోహార్లు' శర్వాకు ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. ప్రస్తుతం శర్వానంద్ నటించిన మూవీ 'ఒకే ఒక జీవితం'. తెలుగు తమిళ భాషల్లో ఏక కాలంలో రూపొందిన ఈ మూవీని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఆర్. ఎస్ . ప్రభు ఆర్. ఎస్ . ప్రకాష్ బాబు నిర్మించారు.



శ్రీకార్తీక్ దర్శకత్వం వహించిన ఈ మూవీని సెప్టెంబర్ 9న తెలుగు తమిళ భాషల్లో ఏక కాలంలో రిలీజ్ చేస్తున్నారు. అమల అక్కినేని కీలక పాత్రలో నటించగా రీతు వర్మ హీరోయిన్ గా నటించింది. ఇదిలా వుంటే గత ఎనిమిది నెలలగా మరే కొత్త ప్రాజెక్ట్ ని ప్రారంభించని శర్వానంద్ సోమవారం తన కొత్త సినిమాకు శ్రీకారం చుడుతూ డ్యూటీ ఎక్కేపస్తున్నాడు. 'జాను' తరువాత బరువు పెరుగుతూ వచ్చిన శర్వానంద్ ఈ మూవీ కోసం గత కొన్ని నెలలుగా బరువు తగ్గుతూ వచ్చారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com